యేసుక్రీస్తు అందరికి ప్రభువు ★

RNI APTEL / 2006 / 17980
POSTAL REGD.NO. VSP - 142 / 2015-2017

# క్రైస్తవనాడు

ఎడిటర్ : వై.కనకరాజు

ఆధ్యాత్మిక, సామాజిక వార్తా పక్షపత్రిక

PUBLISHED FROM
VISAKHAPATNAM

₹ : 5

CHRISTAVANAADU
TELUGU FORTNIGHTLY REGD. NEWS PAPER

సంపుటి : 11 సంచిక : 2 2016 సెప్టెంబర్ 1-15 పేజీలు : 8

POST BOX NO. : 2, OLD DAIRY FARM POST,
ADARSHNAGAR, VISAKHAPATNAM - 530 040. A .P, INDIA.
Call : 9346960601, 9490266640.
mail@christavanaadu.com, christavanaadu@gmail.com
info@christavanaadu.com & christavanaadu1@yahoo.co.in


సత్యవాక్య పోరాటంలో
11 వ,
సంవత్సరం

WhatsApp : 8333012184
www.christavanaadu.com
www.christavanaadu.weebly.com
www.facebook.com / christavanaadu

'క్రైస్తవనాడు' - ఆధ్యాత్మిక, రాజకీయ, సామాజికంగా సంచలనాత్మక వివరణలు, వార్తలు, విశ్లేషణలతో లక్షలాది క్రైస్తవులకు మరియు ఇతరులకు పరిచయమైన పేరు! 'యథార్థ' రాతల్లో దమ్మున్న పేపరని పాఠకులిస్తున్న సాక్ష్యాన్ని బట్టి 'దేవునికి స్తోత్రం'.

రాబోవు దినములలో చిరకాలము వరకు నిత్యము సాక్ష్యార్థముగానుండునట్లు నీవు వెళ్లి వారి యెదుట పలకమీద దీని వ్రాసి గ్రంథములో లిఖింపుము. ★
వచ్చుతరము తెలిసికొనునట్లుగా ఇది వ్రాయబడవలెను సృజింపబడబోవు జనము యెహోవాను స్తుతించును. ★
ఈ మాటలు నమ్మకమును నిజమునైయున్నది గనుక వ్రాయుమని ఆయన నాతో చెప్పుచున్నాడు. ★

స్వచ్ఛమైన వాక్యం వినాలని ఉందా.. అయితే ప్రతిరోజు శుభవార్త టి.వి. లో



వాక్యాన్వేషణ


కార్యక్రమాన్ని చూడండి!

నిరీక్షణ టి.వి. లో
ప్రతిరోజు మధ్యాహ్నం1:30 ని॥ లకు

వివరములకు :

ప్రొఫెసర్ పి.శామ్ కుమార్

డైరెక్టర్ : ఎ.పి.బైబిల్ థియోలాజికల్ యూనివర్సిటి
గాజువాక, విశాఖపట్నం, ఎ.పి.
ఫోన్ : 9 666 444 222



## ప్రసిద్ధుడు

ప్రపంచ జనాంగాలలో యూదులదో ప్రత్యేక శైలి. అది వారి జీవనంలోను రచనల్లోను ఉందన్నది బైబిలు ద్వారా సుస్పష్టం. బైబిల్లో యూదులకు గొప్ప ఆధిక్యత ఇవ్వబడింది.' దేవోక్తులు యూదుల పరము చేయ బడెను' అన్నది ఒకటైతే ఆ జాతినుంచే లోకరక్షకుడు వస్తాడన్నది మరొకటి. దేవుని గూర్చి తెలుసుకోవాలన్నా, దేవుని చూడాలన్నా రెండింటికి యూదా జాతే కారణంగా కన్పడుట మనకు ఆశ్చర్యంగానే కన్పడవచ్చు.. కాని, అది దేవుని ప్రణాళికన్నది బైబిలు చదివి గ్రహిస్తే సులువుగానే గ్రహించగలం.

దేవుడు సర్వలోకులకు తండ్రని బైబిలు బయల్ప రచింది. తన్నుగూర్చి తన బిడ్డలైన వారందరికీ తెలిపేం దుకు లోకంలో ఓ జనాంగమైన ఇశ్రాయేలు వారిని దేవుడు తొలుత ఏర్పాటు చేసుకున్నారు. వారిలో ఓ జాతే యూదా. అట్టి **యూదా వారిలో దేవుడు 'ప్రసిద్ధుడు'** అన్న బైబిలు మాటనే మీరు పైన చదివారు.

2



విషం ఒక్కసారే చంపుతుంది. అజ్ఞానం మనిషిని జన్మజన్మకు చంపుతుంది.

**- పరిపూర్ణానంద**



దేవుని నుండి నిన్ను దూరం చేసేది దేవుడు ఇచ్చినది కాదు. సాతానిచ్చినదే! అది ఉద్యోగమైనా, వ్యాపారమైనా, మరేదైనా...

**-సామ్యూల్ ఆర్. పట్టా**
హైద్రాబాద్



'ఆశ' కేన్సర్ ఉన్నోడ్ని కూడా బ్రతికిస్తుంది. 'భయం' అల్సర్ ఉన్నోడ్ని కూడా చంపేస్తుంది.

**-అల్లు అర్జున్**
జులాయి చిత్రంలో

ప్రార్థించండి! పాల్గొనండి!! దైవ దీవెనలు పొందండి!!!

యునైటెడ్ పీపుల్స్ ఫెలోషిప్ (UPF)

1-9-52/ఇ/3, రాంనగర్, హైదరాబాద్ - 500 020.

యు.పి.ఎఫ్.
ఆదివారపు సాయంకాల ఆరాధనలు
ఉస్మానియా గార్డెన్ ఫంక్షన్ హాల్
జామై ఉస్మానియా రైల్వే స్టేషన్ ఎదురుగా, అడిక్‌మెట్,
హైదరాబాద్‌లో జరుగును.



జాయ్ చెరియన్
యు.పి.ఎఫ్.ఫౌండర్ & ప్రెసిడెంట్

ఇంగ్లీష్ ఆరాధన సా॥ 4 గం॥ల నుండి 6 గం॥ల వరకు

సాయంకాల ఆరాధన
సా॥ 6గం॥ల నుండి
8.30 ని॥ల వరకు

అందరికి ఆహ్వానము

వివరములకు :
040-27624030

అన్ని వాహనములకు పార్కింగ్ సౌకర్యము కలదు. బస్ & రైలు (ఎమ్.ఎమ్.టి.ఎస్) సౌకర్యము కలదు.

బస్ నెం. 86,86కె, 86జె కోఠి మరియు సికింద్రాబాద్ నుండి కలవు.


సంచలన సువార్తికుడు, రచయిత, జర్నలిస్టు రెవ.టి.ఏ. ప్రభుకిరణ్ గారి
సాక్షి క్రైస్తవ ఆధ్యాత్మిక వ్యాసాల పుస్తకం

ఆకాశ ధాన్యం

(ప్రతి ఆదివారం సాక్షి దిన పత్రికలో ప్రచురమవుతున్న క్రైస్తవ వ్యాసాల సంకలనం)



'ఆకాశ ధాన్యం' తో పాటు మరో 2 పుస్తకాలు,
ప్రభుకిరణ్ పాడిన క్రైస్తవ గీతాల CD
పోస్టేజితో సహా కేవలం రూ. 350/- మాత్రమే.
కింది బ్యాంక్ అకౌంట్‌లో జమచేసి
మీ అడ్రసు పోస్టు కార్డుపై రాసి పంపండి
లేదా MO చేయండి




SBI : T. Prabhu Kiran
A/c No : 352 7888 0828
(Old MLA Qrts Branch,Hyderabad)

వివరాలకు :
09502828025


T.A. Prabhu Kiran, Flat No. 406, Imperial Castle APTS, Narayanguda, Hyderabad - 500 027

## ప్రొ॥ ప్రకాశ్ స్పందన!



రక్షణ టివి, ప్రొ॥ప్రకాశ్‌ను గురించి.. ఆగష్టు 1-15 'క్రైస్తవనాడు'లో ప్రచురించబడిన దానిపై ప్రొ॥ప్రకాశ్ స్పందించారు. బ్రదర్ వైకెయార్‌తో ఫోన్లో సంప్రదించారు. ఆ యా వివరాలు.. తదుపరి 'క్రైస్తవనాడు' పేపర్లలో పాఠకులు చదువగలరు.

## విశాఖపట్నం ట్రినిటీ లూథరన్ చర్చ్ నిర్మాణంలో కన్‌స్ట్రక్షన్ కమిటీ అక్రమాలు?



విజయనగరం :
- ◆ ఆర్‌బియుఐ డా.లాజరస్ ప్రసన్నబాబుకు రిమాండ్ విధించిన కోర్టు !
- ◆ బెయిల్ పిటిషన్‌ను డిస్మిస్ !!
- ◆ బెయిల్‌కై మరోసారి లాయర్ల ప్రయత్నం!!!

మరిన్ని వివరాలు తదుపరి 'క్రైస్తవనాడు'ల్లో.

- ● సంఘ పెద్దలపై అభియోగాలు!
- ● దాని వెనుక సంఘకాపరి హస్తం?
- ● విశాసుల్లో రకరకాల చర్చలు

అక్టోబర్ 'క్రైస్తవనాడు'లో

అపో.యెహోషువా ( జాషువా) గారి ఆధ్వర్యంలో
తెలంగాణ, ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రాల్లో జరగనున్న కార్యక్రమాలు

● 2016 అక్టోబర్ 18,19 మరియు 20వ, తేదీల్లో
2 వేల మందితో స్టేట్‌వైడ్ పాస్టర్స్ కాన్ఫరెన్స్
(కాన్ఫరెన్స్ జరిగే స్థలము తదితర వివరాలు రాబోవు 'క్రైస్తవనాడు'లో)
● 2016 అక్టోబర్ 21,22 & 23 తేదీల్లో విశాఖజిల్లా చోడవరంలో
సువార్త స్వస్థత మహాసభలు

ఈ సభల్లో.. జింబాబ్వే దేశానికి చెందిన బెర్రీ డామ్ బాజ & టీం,
మరియు ఫిలిఫ్ఫీన్స్ దేశానికి చెందిన డా.రోషన్న ముఖ్య ప్రసంగీకులు

గమనిక : హైద్రాబాద్ లో జరిగే కాన్ఫరెన్స్‌కు రెండు తెలుగు రాష్ట్రాల్లో ఆసక్తిగలిగిన పాస్టర్లు, లీడర్లలో ఎవరైనా పాల్గొనవచ్చు. అందరూ ఆహ్వానితులే!

పాల్గొన్న వారికి ఉచిత భోజన, వసతి సదుపాయములు!


మరిన్ని వివరాలకై సంప్రదించండి : 9866060731

JC Designs 9866113513

క్రైస్తవనాడు
ఆధ్యాత్మిక, సామాజిక వార్తా పక్షపత్రిక
1-15 సెప్టెంబర్ 2016

***(మొదటిపేజీ తరువాయి)*** దేవుడువారిలో 'ప్రసిద్ధుడు'. వారి ద్వారా మిగతా ప్రపంచానికి తన్నుతాను బయలు పరచుకొనుటలో దేవుని ఉద్దేశ్యము గ్రహించాలంటే తప్పక బైబిలు చదవాల్సిందే.. ధ్యానించాల్సిందే.

ప్రసిద్ధుడైన దేవుని ఎరిగిన వారందరూ లోకంలో 'ప్రసిదాన్ని వారి దగ్గరకొచ్చిన వారికి ఇవ్వ గలరన్నది మనకు తెలుసు. అంటే జ్ఞానమున్నవారు జ్ఞానాన్ని, ధనమున్న వారు ధనాన్ని తమ యొద్దకొచ్చే వారికి వారి వారి అక్కర చొప్పున వారికున్న అవకాశాన్ని బట్టి ఇవ్వగలరు. అందువల్లే ప్రసిద్ధుడైన దేవుని ఎరుగుతూ ఆయనిష్టప్రకారం చేయువారందరు లోకంలో దిన దినము ప్రసిద్ధులగుచున్నారు. ఇది కంటికి కన్పడే నిత్య సత్యం. అందుక్కారణం అట్టివారందరు 'సత్యము' అయిన దేవుని 'వాక్యము'ను బైబిలు ద్వారా ఎరుగుటయేనన్నది నిర్వివాదం. అందు మేముండుట దేవుడు మాకిచ్చిన భాగ్యము.. అందుకు 'దేవునికి స్తోత్రము'.



# ప్రసిద్ధుడు

ఎవరైనా తామెరిగిన దాన్ని ఇతరులకు తెలియజెప్పుటకు సంకోచించరు. అలా చెప్పేవాటిలో మంచి చెడులు మిళితమై ఉండొచ్చు. కాని దేవుని గూర్చి తెలియజెప్పువారెవరైనా కేవలం మంచినే చెబుతారు. అది సమాజానికి మేలుచేస్తుందే గాని కీడుచేయ్యదు. అందువల్ల దేవుని గూర్చి ఎవరు చెప్పినా, ఏం చెప్పినా వినాలి. వినుట తప్పుకాదు. విన్నదెంత వరకు నిజమన్నదే ఆలోచించాలి. అలా ఆలోచనలేక గ్రుడ్డిగా నమ్మేవారే మోసపోతుంటారు. అట్టివారి భక్తి భక్తేకాదు. అది కేవలము మూఢభక్తి. భక్తి మనుష్యులకు మేలుచేస్తుంది. మూఢభక్తి దేని గూర్చి ఆలోచించనివ్వదు. తుదకు పతనానికే దారితీయించొచ్చు కూడా! కాబట్టి ప్రతీవారు తమకున్న భక్తి ఎట్టిదో ఎప్పటికప్పుడే బేరీజు వేసుకుంటుండాలి.

లోకంలో మోసగాళ్లెందరో ప్రసిద్ధులగు చున్నారు గదాయని మీకనిపించవచ్చు. అందుక్కారణం అనేకులకున్న మూఢభక్తే. దాన్ని వారు ఆసరాగ చేసుకొని ఏకంగా దేవుని పేరటే దోపిడీలు చేస్తుంటారు. కోట్లాది రూపాయలు పోగేసుకుంటుంటారు. వీరేదో స్థిరులైనట్లు తమకోసం కోటలను తలదన్నేలా మహలులను నిర్మించుకుంటున్నారు. 'ఘనత పొందిన వాడైనను మనుష్యుడు నిలువజాలడు' అని బైబిలు చెబుతుంది. ఇది అనేకులకు తెలిసిందే అయినా కోట్లాది రూపాయలు వెచ్చించి రాజప్రాసాదాలు లాంటి విలాసవంతమైన భవనాలు నిర్మించు కుంటున్నవారు, నిర్మించు కొజూసేవారు మోసగాళ్లుకారా? ఆలోచించాలి! దేవుని గూర్చి చెప్పేవారే అలా ఉంటే..వారు చెప్పేదే దేవునికిష్టమైతే దేవుడు కూడా అట్టి వాడైయుండాలన్న అనుమానం రాకమానదు. దేవుడే అట్టివాడైతే సమస్తసృష్టి ఆయనకే సేవచేయాలి. సృష్టి ఆయనకు సేవచేస్తుందా? లేక మనకు సేవచేస్తుందా? ఆలోచించాలి!

సర్వసృష్టి మనకే సేవ చేస్తూ తరిస్తుందన్నది గమనార్హం. ఇది ఆయన ఆజ్ఞని బైబిలు స్పష్టీకరిస్తుంది. తద్వారా మనకవసరమైనవన్నీ సృష్టి ద్వారా పొందుతున్నాం. అందుక్కారణం... మనమందరం ఆయన పిల్లలంగాబట్టి. అందుకే తండ్రియైన దేవునికి పిల్లమైన మనందరిపై అంత ప్రేమ. ఆ ప్రేమను వర్ణింప ఈ మాటలు, రాతలు చాలావన్నది నేనెరుగుదును. దేవునికి మనపై ఉన్న ప్రేమను తెలిపేందుకు కొలమానం లేకపోవుటవల్లే...

**దేవుడు లోకమును 'ఎంతో' ప్రేమించెను. ★**

అని బైబిలులో మనయెడల తనకున్న ప్రేమను అంతింతని చెప్పక 'ఎంతో' అని దేవుడు తెలియజేసారు. దేవుని కుమారుడైన యేసుక్రీస్తు లోకానికి దేవున్ని 'తండ్రిగా' బయలుపరచారు. దేవుడు మనకు 'నాన్న' అన్నది మనము వింటేనే మనసు పులకరించిపోతుంది. నేనెంత గొప్పవాన్నోగదా అని ఎవరికైనా అనిపించకమానదు. అందువల్లే దేవుడు తన బిడ్డలైన మనందరియెడల ఒకే రకమైన ప్రేమను కలిగున్నారని యేసు లోకానికి చెప్పారు.

దేవుని నమ్మిన, నమ్మకున్న వారందరిపైన తన సూర్యుని ఉదయిపజేస్తున్నారని, వర్షాన్ని కురిపింపజేస్తున్నారని యేసుచెప్పిన మాటలు మనుష్యులకు ఎంతో ఆదరణగా కన్పడతాయి. అవును, దేవునికెట్టి పక్షపాతములేదు. రక్త మాంసముగల మనమే మన పిల్లలందర్ని ఒకేలా ప్రేమిస్తాం. మనకున్నదాన్ని సరిసమానంగా పంచుతాం. వారు సన్మార్గులైనా, దుర్మార్గులైనా, మంచివారైనా, చెడ్డ వారైనా. చెడ్డవారైనంత మాత్రాన ప్రేమించమా? వారి బాగుకోసం మరి ఎక్కువగా శ్రమించమా? మనకే మనపిల్లల యెడల ఇంత ప్రేముంటే దేవునికెంత ప్రేముంటుందో ఎవరు చెప్పగలరు? చెప్పుట అసాధ్యం. ఎందుకంటే దేవుడే చెప్పుకోలేక 'ఎంతో' అని వ్రాయించారు గాబట్టి. మనం మన పిల్లల్ని కన్నామనుకుంటున్నామేగాని నిజానికి ఆ పిల్లల్ని మనద్వారా కంటున్నది దేవుడేనని బైబిలు చెబుతుంది. ఆ విధాన మనము, మన పిల్లలందరు దేవునిష్టప్రకారం ఈలోకాన్ని జన్మిస్తున్నవారమే. అది ఎరిగినవారే దేవునికిష్టులై ఆయన చిత్తాన్ని ఈ లోకాన జరిగించగలరు. మన అందరి జీవితము ఈలోకములో యాత్ర వంటిదని ఎరగాలి. ప్రయాణికులు తిరిగి తమ ఇండ్లకు చేరినట్లు మనమందరం ఈ లోకయాత్రానంతరం దేవుని చెంతకు చేరాలన్నది దేవుని కోరిక. యాత్రికులు తమ తమ యాత్రలో ఆనందాతిశయాలను అనుభవిస్తారు. తమదగ్గర ఉన్న సొమ్మును యాత్రలో సంతోషంగా ఖర్చుచేస్తారు, కుటుంబస్తులకు అదో తీపిగుర్తుగా మిగులుస్తారు. యాత్రలో చూచిన ఆయా చోట్లలో ఆస్తులు కొనేందుకు ఆసక్తి చూపరు.

ఈ లోకజీవితం ఓ యాత్రని గుర్తించాలి. యాత్రకునిలా ఈ లోకంలో జీవించు వారందరు సుఖసంతోషానందాలను కైవసం చేసుకోగలరు. అనేకులకు మాదిరి చూపగలరు. 'ప్రసిద్ధులు' అవగలరు. 'ప్రసిద్ధుడు' అయిన దేవుని ఎరిగినవారి జీవితాలు ఈలోకంలో అలాగే ఉంటాయి. అందుకు మన ప్రభువైన యేసుక్రీస్తు వారే ఉదాహరణ. ఆయన శిష్యులు నాడు అలాగే జీవించారు. అందువల్లే వారి పేర్లు విశ్వవ్యాప్తంగా బైబిలు ద్వారా ప్రతీ దినం చదువబడుతున్నాయి. వారిప్పుడు లేకున్నా వారి పేర్లతోనే సువార్తలుగా, పత్రికలుగా, క్రైస్తవులచే నిత్యం చదువబడుతూ ప్రకటించబడుతున్నాయి. దేవుడు 'ప్రసిద్ధుడు'. యేసుక్రీస్తు 'ప్రసిద్ధుడు'. ఆయన ఇష్టానుసారంగా జీవించిన ఆయన శిష్యులు 'ప్రసిద్ధులు'. మరి మనమో? ఆలోచించాలి!

**ఈలోకపు జీవనోపాధిగలవాడైయుండి, తన సహోదరునికి లేమి కలుగుట చూచియు, అతనియెడల ఎంతమాత్రమును కనికరము చూపనివానియందు దేవుని ప్రేమ యేలాగు నిలుచును? చిన్నపిల్లలారా, మాటతోను నాలుకతోను కాక క్రియతోను సత్యముతోను ప్రేమింతుము. ఇందువలన మనము సత్యసంబంధులమని యెరుగుదుము.★**

దేవుని నిత్యం ఎరగండి. మీరు ఎరుగినదాన్ని ఇతరులకు తెలపండి. అందుకు మీ శక్తి లోపం లేకుండా ప్రయత్నించండి. మీకున్న సమస్తాన్ని సమయానుకూలంగా దేవునిష్టప్రకారంగా మాత్రమే ఖర్చుచేయండి. అపాత్రదానం, అక్రమార్కులకు సహాయం చేయుట మంచిదికాదు. మీరు దేవుని కోసం చేస్తున్నదైనా, ఇచ్చేదైనా సక్రమంగా ఉందా లేదాయని పరీక్షించుకోవాల్సింది కూడా మీరేనన్నది ఎరగండి.

**దేవుడు మన హృదయముకంటె అధికుడై, సమస్తమును ఎరిగియున్నాడు గనుక మన హృదయము ఏ యే విషయములో మనయందు దోషారోపణ చేయునో ఆ యా విషయములలో ఆయన యెదుట మన హృదయములను సమ్మతి పరచుకొందుము. ★**

ప్రసిద్ధుడైన దేవుడు మనకు 'తండ్రని' మరవకండి. ఆయన ఇష్టానుసారంగా ఉన్నవారందరూ ప్రసిద్ధులవకమానరు. ఆయన ఇష్టాన్నంతా బైబిల్లో చదవగలం.. చూడగలం. యేసు మాటలలో చేతల్లో వినగలం.. చూడగలం.

**మనము సత్యవంతుడైన వానిని (దేవుని) ఎరగవలెనని దేవుని కుమారుడు(యేసుక్రీస్తు) వచ్చి మనకు వివేకమనుగ్రహించియున్నాడని యెరుగుదుము.★**

దేవుని కార్యాలు తనబ్రతుకు కాలంలో సంపూర్ణంగా నెరవేర్చిన యేసుక్రీస్తు ఎంతగా 'ప్రసిద్ధుడు' అయ్యారో ఆలోచిస్తే ఆశ్చర్యం కలుగుతుందెవరికైనా. ఎంతగా అంటే 'శకపురుషుడు' అయ్యేంతగా. 'శకపురుషుడని' లోకంలో ఒక్కర్నే పిలువగలం. ఆ ఒక్కరూ యేసే. లోకమంతా 'క్రీస్తుశకం'లోనే నడుచుట సంభ్రమాశ్చర్యం. ఇది దేవుని కార్యం.అందుకు 'దేవునికి స్తోత్రము'.

'ప్రసిద్ధుడు' అయిన దేవుని పనులు ఈ లోకాన ఉండగనే చేయాలి. ప్రసిద్ధులవాలి. అట్టి సిద్ధ మనస్సుంటే.. దేవుని కార్యాలు తప్పక చేయగలం. అందుకు మనకు సహాయకులు ఆ తండ్రికుమారులే.

# బ్రదర్ x డాక్టర్.... మీకేది ఇష్టం?

క్రైస్తవుల్లో అనేకులు డాక్టర్లుగా చలామణి అయిపోతున్నారు. డాక్టర్లంటే మెడికల్‌కు సంబంధించిన వారనుకునేరు! వీరంతా డాక్టరేట్ పట్టాపుచ్చుకున్న వారట! ప్రతీ బోధకుడూ/బోధకురాలూ తమ పేర్లకు ముందర డా. అని రాయించుకుంటున్నారు. అందులో కొందరు బైబిలుకు సంబంధించిన వేవో వ్రాసి డాక్టరైతే, మరి కొందరివి సేవాం రంగా ఇచ్చే గౌరవ డాక్టరేట్లట! వీటిని, మరికొన్ని పనికిమాలిన సర్టిఫికేట్లు ఇచ్చేందుకు బోగస్ కాలేజీలు వీధికొకటి వెలిసాయి. ఈ కాలేజీల వారికి కావల్సింది కేవలం ధనం మాత్రమే. అదిచ్చిన వారందరికి రెవరెండ్లు, బిషప్‌లు, డాక్టరేట్లు ఇచ్చేస్తుంటారు. అడిగితే మా సర్టిఫికేటు ఫలానా దానికి ఉపయోగపడుతుంది.. దానికెంతో విలువుందని చెప్పట్లేదు కదా బ్రదర్ అంటుంటారు. ఇటువంటి ధౌర్భాగ్యపు బైబిలు కాలేజీల వల్ల ఆత్మజ్ఞానం, అక్షరజ్ఞానం లేనివారు సహితం పై బిరుదులు పొందేస్తున్నారు. అవన్నీ సేవకు ఎందుకూ కొరగావని అనేక ప్రాంతాల్లో కాలేజీలు నడిపేవారే చెబుతున్నా గ్రహించరు. సేవకు బిరుదులు అక్కర్లేదు. తమ పేరుకు ముందు 'డాక్టర్' అని కనబడుట వల్ల అనేకులు లోకాతిశయం, అల్పసంతోషం పొందగలుగుతున్నారేమో గాని శాశ్వత సంతోషం బైబిల్లో దేవుని మనస్సు ఎరిగిన వారెవరూ పొందలేరు. క్రైస్తవేతరుల్లో ఇదో చర్చకు అనేక చోట్ల దారితీస్తుంది. చాలా ప్రాంతాల్లో... 'బ్రదర్ మీ క్రైస్తవుల్లో అందరూ డాక్టర్లేనా? డాక్టరేట్ పొందుట అంత సులువా?' అంటూ ఇతరులు ప్రశ్నిస్తుంటారు. అవును మరి, ఓ యూనివర్సిటీ నుంచి డాక్టరేట్ పొందాలన్నా, గౌరవ డాక్టరేట్ పొందాలన్నా ఎంత కష్టతరమో వారికి తెలుసు. కాబట్టే వారలా ప్రశ్నిస్తున్నారు. ఇది మనలోనూ కొందరికి తెలుసు. యూనివర్సిటీల ద్వారా డాక్టరేట్లు వీళ్లకు, ధనాపేక్ష గల వీరి సేవకు వచ్చుట అసంభవం. అందువల్ల కాలేజీ ఏదైతేనేం మనకు డాక్టరేట్ ఇస్తుంది కదా! తీసేసుకుందామన్న ధోరణే క్రైస్తవ్యంలో ప్రబలుట కడుశోచనీయం..హేయం! మన పేరుకు ముందర 'బ్రదర్' అని ఉండుటే ఎంతో ఆశీర్వాదకరం. ఇది బైబిలు చెప్పిన 'సత్యం'. బ్రదర్ అంటే మనం యేసుక్రీస్తు ప్రభువుకు తమ్ముళ్లం, చెల్లెళ్లం అని అర్థం. దాన్ని త్రోసిరాజని లోకాన్ని అనుసరిస్తూ పరలోక ఉద్దేశ్యాన్ని తృణీకరించుట లోకాతిశయం. ఇట్టి అతిశయం తర్వాతి దినాల్లో అంతకంతకూ అట్టివారిని సేవలో దిగజార్చి లోకంలో కృంగదీస్తుంది. అనేక ప్రాంతాల్లో ఇప్పటికే అట్టి 'డాక్టర్లు' చెడి'పోయారు'. మీరా కోవలో ఉన్నారేమో సరిచూచుకోండి. ఉంటే సరిచేసుకోండి.

లోకాన్ని క్రైస్తవులు అనుసరించరాదన్నది దేవుని మాట. లోకమే క్రైస్తవులను గౌరవించి, వారి మార్గాన్ని అనుసరించాలన్నది దేవుడు మనకు బైబిలు ద్వారా నిరంతరం చూపుచున్న బాట. పేరుకు ముందర 'డాక్టరేట్లు' తదితర 'బిరుదులకై' వెంపర్లాడతారో లేక యేసుక్రీస్తు వలే లోకానికి ఉపయోగపడుతూ మంచి సేవకునిగా గుర్తించబడతారోనన్నది అట్టివారే ఆలోచించుకోవాలి. దేవునికి లోబడాలి. లేకుంటే బైబిలన్నట్లు నాశనపాత్రులై'పోతారు'. జాగ్రత్త సుమా!.

**అంతర్జాతీయ (ఇంటర్నేషనల్) ప్రసంగీకులు / చాలెంజర్లు / పేర్లకు ముందు బిరుదులు / రకరకాల వరాలు...** గలవారంటూ సొంత డబ్బాలు క్రైస్తవ బోధకుల్లో

**ఈ మధ్యకాలంలో మరీ ఎక్కువగా కన్పడుతున్నాయి. బేరీజు వేసి చూస్తే ఆయా సొంత డబ్బాలకు వారు అర్హులే కారన్నది తెలిసిపోతుంది. అయినా, క్రీస్తు చేయమన్న 'సేవ'(పని) కి అవి అవసరమా? మరెందుకు ఈ పనికిమాలిన పోకడలంటూ విశ్వాసులెందరో ప్రశ్నిస్తున్నారు. ఆ ప్రశ్నలకు అటువంటి వారేం జవాబివ్వగలరు? అట్టివారిని వీలున్నంతమట్టుకు సంప్రదించి జవాబులు రాబట్టేందుకు మా వంతు ప్రయత్నం మేం చేస్తాం. విషయాలను పాఠకులకు చేరవేస్తాం. - బ్రదర్ వైకెయార్**

క్రైస్తవనాడు
ఆధ్యాత్మిక, సామాజిక వార్తా పక్షపత్రిక



# వేషధారీ...!

మానదు. అయితే, కొన్ని రకాల వేషధారణేసమాజానికి కీడు చేస్తుంది. అందు ఆధ్యాత్మిక, రాజకీయ వేత్తలు కానరాక మానరు. ఇక సమాజంలోను ప్రజల్లో అనేకమంది వేషధారులుగానే కన్పడకమానరు. ఇలా చెప్పుకుంటూపోతే దీనికి అంతేలేదు. నాదంటూ ఏమీలేదు.. నేనేమీ పట్టుకుపోను అనంటూనే లోకాశల్లోపడి సంపాదన సంపాదనంటూ కొట్టుమిట్టాడువారే అసలైన వేషధారులు. ఇట్టి వేషధారులే సమాజానికి పీడగా దాపురించిన వారని గ్రహించాలి. అట్టి వారిని సమాజం వెలివేయాలన్నది చెప్పేవారు ఈ మధ్యకాలంలో బాగానే పెరిగారు. వారి కోరిక ఎంత వేగంగా నెరవేరితే అంత మంచిదన్న వారూ దినదినానికి ఎక్కువౌతున్నారు. వేషధారణ అన్నది పోవాల్సింది మొదట ఆధ్యాత్మిక నాయకుల్లోనే అంటున్న వారి శాతం కాస్త తక్కువగా కన్పడుతుంది. అందుక్కారణం.. వారిని గుడ్డిగా అనుసరిస్తూ, వారేం చెప్పినా దాన్ని విచక్షణకూడా కోల్పోయి ఆచరణలో చూపెట్టు మూఢభక్తులు ఎక్కువగుటేనన్నది 'సత్య'దూరం కాదు. నాడు ఆధ్యాత్మిక నాయకులు తక్కువగా అక్కడక్కడ కన్పడేవారు. అందు ప్రసిద్ధి చెందిన వారెవరో ఒకరుండేవారు. మరి నేడో? వీధికొకరు వెలుస్తున్నారు. వారేం చెబుతుంటారో ఒక్కోసారి వారికే తెలియదన్నట్లు ఉంటుంది. మూఢత్వంతో వారిని వెంబడిస్తున్న వారి సంఖ్యా పెరగటం కడుశోచనీయం. ఇట్టి మూఢత్వం వారికి ఆస్తులను పోగేస్తుంది. ఇది చాలా ధౌర్భాగ్యస్థితి. ఆయా ఆధ్యాత్మికుల జీవన విధానం గమనిస్తే ఆడంబరాలకు, అంకారాలకు లోటు లేనట్లుంటాయి. వారు చెప్పేదంతా 'పర'లోకం గురించే! కాని, వారి యావంతా 'నర'లోకం పైనే!! ముందుగా మార్పు రావాల్సింది వేషధారణ వీడాల్సింది అట్టి ఆధ్యాత్మిక నాయకులేనన్న చర్చలు ప్రభలి సమాజం వారిని వెంటాడి తరమకముందే వారు మారితే ఓ డబ్బై శాతం మార్పు సమాజంలో దానంతటదే వస్తుందన్న వారి మాటలను చెవినబెట్టాలి. అప్పుడే తాను జీవించి చూపి, సమాజానికి చెప్పే 'యేసుక్రీస్తు' లాంటివారు సమాజంలో కోకొల్లలుగా కన్పడతారు. తమ శరీరాల్నే దేవాలయాలుగా కన్పింపజేస్తారు. 'నడిచే దేవాలయాలు' అన్పించుకుంటారు.

(ఇది మునుపటిదే! పాఠకుల కోరికపై కొద్దిపాటి మార్పులతో మరలా ఇవ్వడమైంది.)

"ప్రభువు వాక్యము శీఘ్రముగా వ్యాపించి మహిమ పరచబడు నిమిత్తము..... మా కొరకు ప్రార్థించుడి"

**గమనిక** అనేకమంది చందాదారులు, ప్రకటన కర్తల సూచనపై 'క్రైస్తవనాడు' స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా అకౌంట్ నెంబరు ఇస్తున్నాం. ఇది 'క్రైస్తవనాడు' సబ్ - ఎడిటర్ మరియు డిజైనర్ బ్రదర్ వై.ధనరాజు కు సంబంధించినది. చందాదారులు, ప్రకటనకర్తలు తమ సౌకర్యాన్ని బట్టి ఈ క్రింది అకౌంట్‌లలో సొమ్ము జమచేయొచ్చని తెలియజేస్తున్నాం. - ఎడిటర్

**CHRISTAVANAADU**
**Andhra Bank**
***Current A/C* : 13 96 111 00 00 00 52**
IFS Code : ANDB0001396
Adarsha Nagar Branch, Visakhapatnam

**Y.DHANA RAJU**
**State Bank of India**
**S/B A/c No.: 34513409917**
IFS Code : SBIN0010602
Vishalakshi Nagar, Visakhapatnam

సం॥ చందా ₹ 200. చందాదారులకు పెళ్లి, పుట్టినరోజు, స్మారక ప్రకటనలు **ఉచితం!**
చందాదారులకు మాత్రమే రెగ్యులర్‌గా పంపబడుతుంది. పత్రిక అందని చందాదారులు ఉత్తరాల ద్వారా మాత్రమే ఆ సంగతి మాకు తెలియజేయాలి. లేకుంటే మేం బాధ్యత వహించలేం. చందాలు, ప్రకటనలకు సంబంధించిన సొమ్ముకు తగు రసీదు వెంటనే తీసుకొని 9346960601 / 9490266640 నంబర్లకు ఫోన్ చేయండి.

మీ రచనలు, వ్యాసాలు, ప్రసంగాలు, కవితలు, పద్యాలు, ఏవైనా సరే మేము ప్రచురించాలంటే భారతదేశ సార్వభౌమత్వానికి, భారత రాజ్యాంగానికి భిన్నంగా ఉండరాదు. లోకోక్తులు, టిప్స్, జనరల్ స్టడీ బిట్స్ సేకరణలు, అలాగే మునుపటి సంచికల్లో గల కొన్ని శీర్షికలు అనేక మంది పాఠకుల కోరికపై మరలా వీలును బట్టి ఇస్తున్నాం. అందువల్ల కొన్ని రిపీట్ అవుతున్నాయి. ముందు జరిగినదే ఇప్పుడును జరుగును; జరుగవోవునది పూర్వమందు జరిగినదే; జరిగిపోయినదానిని దేవుడు మరలా రప్పించును. ★

'క్రైస్తవనాడు'లో ప్రచురించబడే ఇతరుల రచనలు ఆయా రచయిత / రచయిత్రిల వ్యక్తిగత అభిప్రాయాలు మాత్రమే, పత్రిక పాలసీకి ఎటువంటి సంబంధం లేదు. అడ్వర్టైజ్ మెంట్స్‌పై స్పందించే ముందు క్షుణ్ణంగా విచారించుకోండి. ఈ పత్రికకు ఏ విధమైన సంబంధంలేదు.

ఎడిటర్ కుటుంబీకులు వ్రాస్తున్న వివరణలన్నీ అప్పటికి తగినంతమాత్రమే. సంచలనాత్మక విషయాలు, త్వరలో అని ప్రకటించినవి వీలును బట్టి ప్రచురిస్తాం. కాబట్టి రాబోవు సంచికలను మిస్ కాకండి.

'వివేకియైనవాడు తన విద్యను దాచి పెట్టును' అన్న బైబిలు వాక్యాన్ని బట్టి 'క్రైస్తవనాడు' స్వరచనల్లోగల వాక్యాలకు ★ గుర్తు ఇవ్వడమైంది.

'క్రైస్తవనాడు' విస్తరించేందుకు చందాలు పంపి సహకరించండి. మీ అనుదిన కుటుంబ ప్రార్థనల్లో గుర్తుచేసుకొండి. మీ స్నేహితులకు పరిచయం చేసి ప్రోత్సహించండి. మీ పరిచర్యా వివరాలు తెలిపి ప్రచురింపజేసుకోండి.

## దేవుని జ్ఞానం – మానవ విజ్ఞానం

బైబిల్ / దేవుని మాట × సైన్స్ / శాస్త్రజ్ఞుల మాట

బ్రదర్ వై.లీలా రవిరాజు



# మారుటే నూతనత్వం

క్రైస్తవుల్లో అనేకులు ఏ పనికైనా 'దేవుని చిత్తం' అని అంటుంటారు. సమస్తం ఆయన స్వాధీనంలోనే ఉన్నాయని, సర్వసృష్టి దేవుని ఆధీనంలోనే ఉందని కూడా ప్రసంగాలు చేస్తుంటారు. గాని వారి జీవితాలు మాత్రం దేవుని చిత్తానికి బహుదూరంగా ఉన్నాయని వారి ప్రవర్తనబట్టే గ్రహించగలం. మాటల్లో ఉన్న దేవుని చిత్తం వారి ప్రవర్తనలో ఎందుకు లేదని ఆలోచిస్తే.... వారు చేస్తున్నదే దేవుని చిత్తం అని అనుకుంటున్నారు.. కాని దేవుని చిత్తం ఏమిటో తెలుసుకోలేక అజ్ఞానంలో నిర్జీవంగా బ్రతికే స్తుంటారు. దేవుడు తన జ్ఞానాన్ని క్రైస్తవులమైన మనకు ఇస్తే కొందరి అజ్ఞానం బట్టి అనేకులు తప్పుడు త్రోవలో వెలుతున్నారు. ఇది వారి జీవితాలకే శ్రేయస్కరం కాదు. ఇలా అనేకులు దేవుని ఉన్నతమైన మార్గం నుండి తొలగిపోయి దేవునిలో వ్యర్థులుగా బ్రతుకుతూ తమ జీవితాలను నాశనం చేసుకుంటున్నారు. తద్వారా నరకానికి పాత్రులవుతున్నారు. అందుకే క్రైస్తవులుగా దేవుని నమ్మి బ్రతుకుతున్నవారు బహు జాగ్రత్తగా ఉండాలి.

**దేవుని చిత్తమేదో పరీక్షించి తెలిసికొనునట్లు మీ మనస్సు మారి నూతనమగుటవలన రూపాంతరము పొందుడి. ★**

దేవుని మార్గం ఎరిగి దానిని పరీక్షించి ఆ మార్గంలో నడిచేవారే దేవుని చిత్తాన్ని తెలుసుకున్నవారు. అలాగే మనం చేసే ప్రతి పని కూడా దేవునికి అప్పగిస్తే ఆయనే అన్నివిధాల సఫలం చేస్తారు. ఎందుకంటే ప్రతి విషయం కూడా దేవుని స్వాధీనంలోనే ఉన్నాయనుట నిస్సందేహం. సమస్త సృష్టిని తన స్వాధీనంలో ఉంచుకున్న దేవుడు, మన జీవితాలను కూడా ఆయన స్వాధీనంలోనే ఉంచుకోవాలన్న ఆసక్తి కలిగియున్నారు. అలా మనముంటే మన బ్రతుకులు దేవునిలో పండుట తథ్యం. ఇది అనేక క్రైస్తవుల జీవితాల్లో జరిగిందే. ఉదాహరణగా బైబిల్లో యేసుక్రీస్తు, ఆయన శిష్యులు, పౌలు ఇలా అనేకులు తమ జీవితాల్లో దేవుని చిత్తం కడవరకు నెరవేర్చినవారే. అందుకు దేవుడు వారికి అంతులేని ఘనతను ఇచ్చారన్నది మనకు తెలిసిందే. ఇందునుబట్టైనా మన చిత్తాలను ప్రక్కనబెట్టి దేవుని చిత్తం మన జీవితాల్లో నెరవేరిస్తే మన జీవితాలు కూడా ఆశీర్వాదంగా మారుతాయి. అనేకులకు ఆదర్శప్రాయంగా ఉంటాయన్నది నిర్వివాదం. క్రీస్తులో ప్రతి దినం మన జీవితాలు మారుట దేవుని చిత్తం. అదే ఇతరులకు మాదిరిగా అన్పించే, కన్పించే నూతనత్వం.

క్రైస్తవనాడు డిటిపి, పేజ్‌మేకింగ్ & డిజైనింగ్ : జె.సి. డిజైన్స్ , మెదక్ & విశాఖ. ఫోన్ : 9866113513

**ఎందుకు?! :**

'క్రైస్తవనాడు'లో హైందవ పండితులు, ఇతరులు, సినిమావాళ్లుచెప్పేవి మరియు రాజకీయాలను గురించి ప్రచురించుటెందుకన్నది 'మనలో' అనేకుల సందేహం! బైబిలు దేవుని గ్రంథమంటూ బోధిస్తూ ఇతరులను, సినిమావాళ్లను చులకనజేసి మాట్లాడే ప్రబుద్ధులెందరో 'మనలో' ఉన్నారు. క్రైస్తవేతరుల మాటలు, చేతలే అంతలా ఆలోచింపజేస్తుంటే.. జీవంగల దేవుని మాటలు మరెంతలా ఆలోచింపజేయాలి! 'మనలో' ఎందరి మాటలు, చేతలు లోకాన్ని ఆలోచింపజేసి ప్రభావితం చేయగలుగుతున్నాయోనన్నది తెలిపేందుకే 'క్రైస్తవనాడు'లో అవి ప్రచురిస్తున్నాం. ఇక రాజకీయాలను గురించి... ఆ యా కాలాల్లో జరిగిన సమకాలీన రాజకీయాలు. సంగతులను అనేకం బైబిల్లో దేవుడు వ్రాయించారు. 'నర'లోక సంగతులనే అవగాహన చేసుకోలేనివారు 'పర'లోక సంగతులను ఎలా గ్రహించగలరు? అందుకే 'నర'లోక రాజకీయ సంగతులు 'క్రైస్తవనాడు'లో చోటుచేసుకుంటున్నాయి. తొలి నుంచీ 'క్రైస్తవనాడు'ది అదే ఒరవడి. అందుకు బైబిలే మాకు మాదిరి. అందుకే 'క్రైస్తవనాడు'కు అంత ఘనత! అందుకు 'దేవునికి స్తోత్రము'.

**ANDHRA PRADESH :** CHRISTAVANAADU,
13 - 237. Ambedkar Nagar, Old Police Station Center,
Nr. TIC Point, Arilova, Visakhapatnam - 530 040.
Andhra Pradesh State, INDIA.
Call : 9346960601

**TELANGANA :** CHRISTAVANAADU
C/o A.Prem Kumar, 1-5-89/6,
CSI Mission Compound,
Sadasivpet, Medak Dist - 502 291
Telangana State, INDIA. Call : 9490266640

**తల్లిదండ్రుల పేరుతో లేక తమ సంస్థల పేరులతోనైనా చేసేది దేవుని సేవా? ఎన్నటికీ కాదు.. కానేరదు!**
**– బ్రదర్ వైకెయార్ రచన దేవుని వాక్యానుసారంగా...**
**తదుపరి 'క్రైస్తవనాడు' ల్లో.**

# ప్రార్థనల్లో ప్రసంగాలు! దేవునికే బోధలు చేస్తున్న ప్రార్థనా వీరులు!

ఈ జాఢ్యం ఎవరు మొదలుపెట్టారోగాని చాలా బలంగా పాకింది. ప్రార్థన అనేసరికి ఇక దేవునికి భయం మొదలైయ్యే విధాన భయంకరంగా ప్రార్థనలు చేస్తారు. దేవుడు ఎంతో శ్రమపడి కొన్ని వందల యేండ్లుగా వ్రాయించి, భద్రపరచి మన చేతికి బైబిల్ రూపంలో ఇస్తే... ఆ బైబిల్లో ఉన్న మాటలను దేవునికే గుర్తుచేస్తూ ఖండితంగా ప్రార్థనలు జరిగిస్తారు. ప్రార్థన చేయించుకుంటున్నవారు ఎలాంటివారో పూర్తిగా తెలుసుకోకుండా అబ్రహాము, దావీదును దీవించినట్లు సమృద్ధిగా దీవించమంటూ ఆర్డర్లు వేసేస్తుంటారు. ఇది ఎంత దౌర్భాగ్యం. అబ్రహాము దావీదులు జీవించిన జీవితం ప్రార్థనలు చేయించుకుంటున్నవారు జీవించారా లేదా అని కనీసం ఆలోచించరు. వీరేం ప్రార్థనావీరులు? వీరికి దేవుడు అర్థమయ్యారా? మనకు రక్షణ యేసుక్రీస్తు ద్వారా వచ్చింది కదా. యేసుక్రీస్తు జీవించినట్లు వీరూ జీవించేట్లు అనుగ్రహించు ప్రభువా అని చేయెచ్చుకదా! చేయరు. ఎందుకంటే యేసుక్రీస్తు తన జీవితంలో ఎప్పుడూ ధనవంతుడిగా గాని, ఈలోక రాజుగా గాని చలామణీ కాలేదు. అయ్యేందుకు ప్రయత్నించనూలేదు. మన నిమిత్తం అనేక శ్రమలను, బాధలను అనుభవించారు. ఒకవేళ అలా చేస్తే వారు వీరికి చేయి తడపరన్న భయం. ఇది దేవునికి అనుకూలమైనదికాదు. దేవుని ద్వారా నడిపింపబడినవారు ఒక్కొక్కరు ఒక్కోలా బ్రతికారు. దేవుడు కూడా అదే కోరుకుంటారు. ఒకరిని అనుకరించే వారిని దేవుడు ఉపేక్షించరు. అలాంటప్పుడు వీరు చేస్తున్న ప్రార్థనలు ఇంకేం నెరవేరుతాయి. ఒకసారి ఆలోచించండి. దేవునిలో ఎవరి జీవితాలు వారివి. ఎవరికి వారే ప్రత్యేకులు. ఆ జీవితంలో ఎదుగుటకు సహాయమడగాలే గాని ఇలా ఒకరితో పోల్చుకుంటూ మేము అలానే అయిపోవాలని ప్రార్థనలు చేయుట దేవునికి వ్యతిరేకం. ఒకవేళ చేసినా అలా అవరు సరికదా ఉన్నవాటిని దేవుడు తీసేస్తారు. ఇది గుర్తించి ఇకనైనా ఈ జాఢ్యాన్ని వీడాలని కోరుకుంటూ... **– ప్రేమతో వై.ఎల్. రవిరాజు**

# లంచము

లంచము స్వీకరించు వారికి తప్పుడు(అబద్ధ) సాక్ష్యము పలుకుట అగత్యమగును. లంచ గొండులు కాని వారికి మాత్రము గద్దించుటకు, బుద్ధిచెప్పుటకు సాధ్య మగును. తనది కాని వస్తువును అన్యాయముగా గైకొనునదియే లంచము. దీనిని గూర్చి పరిశుద్ధ గ్రంథమందు లిఖించబడిన కొన్నివచనములు:



బ్రదర్ ఎస్.ఆర్.తిరుగుళ్ల
చర్చ్ ఆఫ్ క్రైస్ట్
చీపురుపల్లి, విజయనగరం.

1.న్యాయ విధులను చెరుపుటకై దుష్టుడు ఒడిలోనుండి లంచము పుచ్చుకొనును. (సామెతలు 17:23).

2.లంచము తీసికొనకూడదు, లంచము దృష్టిగల వానికి గ్రుడ్డితనము కలుగజేసి, నీతిమంతుల మాటలకు అపార్థము చేయించును. (నిర్గమా 23:8).

3.భక్తిహీనుల కుటుంబము నిస్సంతువగును. లంచగొండుల గుడారములను అగ్ని కాల్చివేయును. (యోబు 15:34)

4.పాపులతో నా ప్రాణమును చేర్చకుము, నరహంతకులతో నా జీవమును చేర్చకుము. వారి చేతిలో దుష్కార్యములు కలవు, వారి కుడి చెయ్యి లంచములతో నిండియున్నది. (కీర్తనలు 26:9,10).

5.నీతిని అనుసరించి నడుచుచు యదార్థముగా మాటలాడుచు నిర్బంధన వలన వచ్చు లాభమును ఉపేక్షించుచు, లంచము పుచ్చుకొనకుండ తన చేతులను మలుపుకొని హత్యయను మాట వినకుండా చెవులు మూసికొని చెడుతనము చూడకుండా కన్నులు మూసికొనువాడు ఉన్నత స్థలమున నివసించును. (యెషయా 33:15).

6."దోష నివృత్తికి రూకలు పుచ్చుకొని నీతిమంతులను బాధపెట్టుచు, గుమ్మమునకు వచ్చు బీదవారిని అన్యాయము చేయుటవలన మీ అపరాధములు విస్తారములైనవనియు, మీ పాపములు ఘోరమైనవనియు...... (ఆమోసు 5:11).

7. సైనికులును– మేమేమి చేయవలెనని అతని(బాప్తిస్మమిచ్చు యోహానును) నడిగిరి. అందుకు అతడు– ఎవరిని బాధపెట్టకయు, ఎవని మీదను అపనింద వేయకయు, మీ జీతములతో తృప్తి పొంది యుండుడని వారితో చెప్పెను. (లూకా 3:14).

**లోకుల / విశ్వాసుల మాట....**

## అవునా? కాదా?

**మా కాపరి ఆదివారం, వీలుంటే శుక్రవారం తప్ప మరెప్పుడూ మాకు కనబడరు. దానికి్కారణం మాకు తెలీదు. అడిగితే ఎవరో పెద్దపెద్ద మిషనరీల యొద్దకు వెళ్తున్నానంటారు. సంఘంలో ఒక్కొక్కర్ని ఒక్కోలా పలకరిస్తుంటారు. బీదలను అసలు పట్టించుకోరు. ప్రసంగాల్లో ధనవంతుల్ని, వారి కుటుంభీకులను కలుపుతూ వారిని పొగడుతూ బోధిస్తుంటారు. బీదల ఊసే ఉండదు. బీదలకు ప్రార్థనావసరతలుంటే కాపరి దగ్గరకెళ్లాలి. అదే అవసరం ధనవంతులైన సంఘస్థులకుంటే మా కాపరే వారింటికి వెళ్తారు. వారిని పొగడుతూ ప్రార్థిస్తారు. ఇట్టి పక్షపాతం ఎవరికీ తగదు! ఏమంటారు?**

# మానసిక కుంగుబాటుకు మాటలతో చికిత్స

మానసిక కుంగుబాటుతో బాధ పడుతున్న వారికి 'ప్రవర్తన సంబంధ చికిత్స' (కాగ్నిటివ్ బిహేవియరల్ థెరపి–సిపిటీ) ద్వారా ఉపశమనం కలిగించవచ్చని ఒక అధ్యయనం వెల్లడిస్తోంది. ముఖ్యంగా ఔషధాలకు స్పందించని స్థాయిలో ఉన్నవారికి ఈ చికిత్స ఉపయోగకరంగా ఉంటుందని తెలుస్తోంది. అయితే, సీబీటీతోపాటు ఔషధాలను కూడా తీసుకోవాలని శాస్త్రవేత్తలు పేర్కొన్నారు. ఈ పరిశోధన వివరాలు ప్రఖ్యాత వైద్యశాస్త్ర పత్రిక లాన్‌సెట్‌లో ప్రచురితమయ్యాయి.

# సంపూర్ణ విధేయత


బిషప్.ఎం.ఎ.పాల్

**ఆ**త్మీయ జీవితంలో "విధేయత" అనేమాట చాలా ప్రాముఖ్యమైనదైయున్నది. విధేయతయే సమస్త ఆశీర్వాదములకూ మూలము. విధేయత సమస్త ఆశీర్వాదములకూ ఏ విధంగా మూలమో సమస్త కీడులకు అవిధేయత మూలము. ద్వితీ 28:1-13 వచనాలలో దేవుని వాక్యమునకు విధేయత కలిగియుండుట యందుగల ఆశీర్వాదములు తెలియజేయబడినట్లే దేవుని వాక్యమునకు అవిధేయత చూపెట్టువారికి ఎటువంటి శాపములు కలవో అదే అధ్యాయంలో 14 నుండి 68 వచనాలలో తెలియజేయబడింది. ఒకని అవిధేయత వలన మానవులందరూ శాపగ్రస్తులైతే మరియొకని విధేయత వలన మానవులందరి శాపవిమోచనకు మార్గము తెరువబడింది. "కాబట్టి తీర్పు ఒక్క అపరాధము వలన వచ్చినదై మనుష్యులందరికిని శిక్షావిధి కలుగుటకు ఏలాగు కారణమాయెనో, అలాగే ఒక్క పుణ్యకార్యము వలన కృపాదానము మనుష్యులందరికి జీవప్రదమైన నీతి విధింపబడుటకు కారణమాయెను (రోమా 5:19)

ఎవరైతే దేవుని వాక్యమునకు సంపూర్ణ విధేయత కలిగి యుంటారో ఆ వ్యక్తి ద్వారా సర్వశక్తిమంతుడైన దేవుని యొక్క ప్రణాళిక సంకల్పములను దేవుడు నెరవేర్చుతాడు.

ఒకని విధేయత ద్వారా అనేకులకు దీవెన ఆశీర్వాదము కలుగుతుందని తెలియజెప్పేందుకు గాను అబ్రాహాము మోరియా పర్వతము మీద పరీక్షించబడ్డాడు. "నీకు ఒక్కడైయున్న నీ కుమారుని అనగా నీవు ప్రేమించు ఇస్సాకును తీసుకొని మోరియా దేశమునకు వెళ్ళి అక్కడ నేను నీతో చెప్పబోవు పర్వతములలో ఒకదానిమీద దహనబలిగా అతని నర్పించుమని చెప్పెను (ఆది.కాం.22-2). ఇది అబ్రాహాము యొక్క విధేయతకు పరీక్ష అబ్రాహాము దేవుని మాటకు విధేయుడై తన ఏకైక కుమారుని బలి అర్పించు చివరిక్షణంలో "అప్పుడాయన - ఆ చిన్నవాని మీద చెయ్యి వేయకుము. నీకు ఒక్కడైయున్న నీ కుమారుని నాకియ్య వెనుదీయలేదు గనుక నీవు దేవునికి భయపడువానివని ఇందువలన నాకు కనబడుచున్నదనెను" (ఆది. 22:12).

ఇశ్రాయేలు ప్రజలు సౌలును తమకు రాజుగా ఉండుటకు ఎన్నుకొనగా ప్రవక్తయైన సమూయేలు ద్వారా దేవుడు ఇశ్రాయేలు దేశముమీద రాజుగా అభిషేకించాడు. "ఒకానొక దినమున సమూయేలు సౌలును పిలిచి యెహోవా ఇశ్రాయేలీయులకు తన జనులమీద నిన్ను రాజుగా అభిషేకించుటకై నన్ను పంపెను. యెహోవా మాట వినుము" (1సమూయేలు 15:1). కనుక అసంపూర్ణమైన విధేయత దేవుని చిత్తాన్ని నెరవేర్చలేదు. దేవుని సంతోష పరచజాలదు.

"అందుకు సమూయేలు - తాను సెలవిచ్చిన ఆజ్ఞను ఒకడు గైకొనుట వలన యెహోవా సంతోషించునట్లు, ఒకడు దహనబలులను, బలులను అర్పించుట వలన ఆయన సంతోషించునా? ఆలోచించుము, బలులు అర్పించుటకంటే ఆజ్ఞను గైకొనుటయు, పొట్టేళ్ళ క్రొవ్వు అర్పించుటకంటే మాటవినుట శ్రేష్టము" (1సమూయేలు 15:22). దేవునికి విధేయత చూపినంత కాలము దేవుడు నీకు అనుగ్రహిచినవి నీతోనే ఉంటాయి. కానీ అవిధేయత చూపుట వలన ఆ అనుగ్రహాన్ని కోల్పోయే ప్రమాదం ఉందని మరువరాదని సౌలు జీవితం తెలియజేస్తుంది.

దావీదు జీవితం చూచినట్లయితే దావీదు రాజుగా ఉండుటకు మనుష్యుల ద్వారా ఎన్నుకొనబడలేదు. గాని, దేవుడే సమూయేలు ప్రవక్త ద్వారా అభిషేకించి రాజుగా నియమించాడు. దావీదు దేవుని ఆజ్ఞలను నెరవేర్చుట కొరకైన తన ప్రగాఢ వాంఛను ఇలా తెలియపరుస్తాడు. "బలులనైనను, నైవేద్యములనైనను, నీవు కోరుటలేదు. నీవు నాకు చెవులు నిర్మించియున్నావు. దహన బలులనైనను, పాపపరిహారార్థ బలులనైనను నీవు తెమ్మనలేదు. అపుడు - పుస్తకపుచుట్టలోనన్ను గూర్చి వ్రాయబడిన ప్రకారము నేను వచ్చియున్నాను. నా దేవా, నీ చిత్తము నెరవేర్చుట నాకు సంతోషము. నీ ధర్మశాస్త్రము నా అంతర్యములో నున్నది" (కీర్తన 40:6-8). ఈ లేఖన భాగం ద్వారా దేవుని యొక్క వాక్యమునకు తాను ఎంత విధేయతను కనపరచుచున్నాడో గమనించగలము.

ఆఖరులకు భయంకరమైన శ్రమలను తాననుభవించినప్పుడు కూడా తన అంతరంగమందు నిలిచియున్న దేవుని మాటలను పెడచెవినిపెట్టక వాటి చొప్పుననే చేసి విధేయత కనుపరిచాడు. అలాంటి విధేయత చూచువారంటే దేవునికి ఇష్టులు కనుకనే నలుబది సుదీర్ఘ సంవత్సరములలో ఇశ్రాయేలు దేశమందు యుద్ధములే లేవు.

ఫిలిప్పీయులకు రాసిన పత్రిక 2వ అధ్యాయం 5వ వచనము నుండి 11వ వచనాలలో అపోస్తలుడైన పౌలు క్రీస్తు పట్ల తన విధేయతను తెలియపరచడమే కాక యేసు నరావతారిగా ఈ లోకములోనికి ఏతెంచి తండ్రియైన దేవుని చిత్తాన్ని నెరవేర్చుటకు ఎంత విధేయత చూపాడో తెలియజేసాడు. జననము మొదలుకొని మరణ పర్యంతము తండ్రియైన దేవుని చిత్తాన్ని నెరవేర్చుట మాత్రమే ప్రభువైన యేసుక్రీస్తు జీవితములో కనుగొనగలము. "కాబట్టి ఆయన ఈ లోకమందు ప్రవేశించునపుడు చెప్పుచున్నాడు. బలియు అర్పణయు నీవు కోరలేదు గాని నాకొక శరీరమును అమర్చితివి. పూర్ణహోమములును, పాపపరిహారార్థ బలులను నీకిష్టమైనవి కావు. అప్పుడు నేను - గ్రంథపు చుట్టలో నన్ను గూర్చి వ్రాయబడిన ప్రకారము, దేవా, నీ చిత్తము నెరవేర్చుటకు ఇదిగో నేను వచ్చియున్నాన"ని చెప్పుచున్నాడు. ఇవన్నీ ధర్మశాస్త్రము చొప్పున అర్పింపబడు చున్నది. ఆ రెండవ దానిని స్థిరపరచుటకు మొదటిదానిని కొట్టివేయుచున్నాడు. యేసుక్రీస్తు యొక్క శరీరము ఒక్క సారియే అర్పింపబడుట చేత ఆ చిత్తమును బట్టి మనము పరిశుద్ధపరచబడి యున్నాము (హెబ్రి 10:5-10). ఆదాము అవిధేయత ద్వారా వచ్చిన శాపమును ఆశీర్వాదములుగా మార్చుటకుగాను తండ్రియైన దేవుని చిత్తానికి సంపూర్ణ విధేయతను చూపించుట యేసుక్రీస్తు యొక్క జీవన విధానంలోనే గమనించగలము. "అందుచేత పరలోకమందున్న వారిలోగాని, భూమిమీద ఉన్న వారిలో గాని, భూమి క్రింద ఉన్నవారిలోగాని, ప్రతివాని మోకాలును యేసు నామమున వంగునట్లును, ప్రతివాని నాలుకయు తండ్రియైన దేవుని మహిమార్థమై యేసుక్రీస్తు ప్రభువని ఒప్పుకొనునట్లును, దేవుడు ఆయనను అధికముగా హెచ్చించి ప్రతి నామమునకు పై నామమును ఆయనకు అనుగ్రహించెను (ఫిలిప్పీ 2:9-11).

యేసుక్రీస్తును స్వంతరక్షకునిగా అంగీకరించిన నాటినుండి ఆత్మీయ ప్రయాణం మొదలౌతుంది. ఆ ప్రయాణం అర్థవంతముగా కొనసాగటానికి ఆయన చిత్తమునకు సంపూర్ణంగా అప్పగించుకొనే విధేయత కావాలి. ఆ విధేయత ఆత్మీయ ప్రయానపు ఆఖరి నిమిషం వరకు కొనసాగాలి. ఈ సంపూర్ణ విధేయత మానవ జీవితంలో పరలోకపు ఆశీర్వాదములు కుమ్మరిస్తుంది. ఇటువంటి విధేయతతో కూడిన ఆశీర్వాదములు పొందుకున్న వారిముందు పాతాళలోకపు ద్వారములు నిలువనేరవు. ఇటువంటి ఆశీర్వాదములు నీవు కలిగియుండుట దేవుని చిత్తము. కానీ దీనికొరకు ఆయన చిత్తముకొరకైన విధేయత ఎల్లప్పుడూ నీవు కలిగియుండాలి.

### చర్చ్ ఆఫ్ క్రైస్ట్ (క్రీస్తు సంఘం) డైరెక్టర్లు & తెలుగు రాష్ట్రాల్లో అనేకమంది

## బోధల్లో ఘనులే (నా)?!

### వారి స్వసాక్ష్యాలు మరియు వారి కుటుంబ సాక్ష్యాలను గురించి వినబడేవాటిలో నిజానిజాలేంటి?

విదేశీ స్వదేశీ క్రీస్తు భక్తుల సొమ్ములు కొల్లగొడుతూ విలాసాలు వెలగబెట్టే బోధకుల బోధకుల్లో దేవుని వాక్య వ్యతిరేకాల్ని 'వాక్యాను సారంగా' బట్టబయలు చేస్తూనే ఉన్నాం. విశ్వాసులెవరూ మోసపోయి తమకున్నది అట్టి వారి 'మాయ'లో పడి పోగొట్టుకోరాదన్న అనేకుల కోరిక మేరకే ఆ వివరణలు ఇస్తున్నాం. ఆ వరుసలోనే ఇకపై 'చర్చ్ ఆఫ్ క్రైస్ట్ (క్రీస్తు సంఘం)' వారి బండారాన్ని బయటపెట్టనున్నాం. డైరెక్టర్ల మంటూ కోట్లు కూడబెడుతూ బిడ్డల జీవితాల్లో జరిగిన.. జరుగుతున్న అనేక పరిణామాలను బట్టి ఆ ఆస్తుల్ని ఆ యా డైరెక్టర్లు దుర్వినియోగం చేస్తున్నారని తెలుస్తోంది. వాక్యమే గొప్పదంటూ బోధించే వారి బోధల్ని, బ్రతుకుల్ని అదే వాక్యపు వెలుగులో విశ్లేషించనున్నాం.

### దేవుని తెలిపే సభలా? ఆసుపత్రులా?

దేవుని సువార్త ప్రకటించుట మాని, హాస్పిటల్స్‌కు దీటైనట్లు.. ఒకింత వాటికంటే మేమేగొప్పంటూ స్వస్థతలు పేరట దోచుకుంటున్న వారినీ సమాజానికి మరింతగా తెలియజేయాలనుకుంటున్నాం. విశ్వాసుల విశ్వాసాన్ని బట్టి దేవుడు వారిని స్వస్థపరుస్తారని బైబిలు తెలుపుతుంది. ఎవరు ఎలా స్వస్థపడ్డా అందుక్కారణం అది వారికి దేవుని ఉచిత కృపవల్లే జరిగిందని నమ్మాలి. దేవునికి స్తోత్రము చెల్లించాలి. అంతేగాని స్వస్థపడింది 'స్వస్థతావరంగల భక్తుల(?)' వల్ల కాదు.. కానేరదు అన్నది ఎరగాలి. విశ్వాసులూ.. ప్రార్థనాతైలం మిమ్మల్ని బాగుచేయదు. అసలు ప్రార్థనా తైలాలే ఉండవు. మనల్ని బాగు చేసేది దేవుడే.. మన ప్రభువైన యేసుక్రీస్తే. అని మరోసారి తెలియజేస్తున్నాం. దుర్బోధకుల్ని, మోసగాళ్ల బోధల్లోగల మోసాల్ని.. తద్వారా వారు చేస్తున్న తంత్రాల్ని ఇకపై వరుసగా.. ప్రచురిస్తాం.. చదవండి, దేవుని వాక్య సారాంశమే సత్యము అని బైబిలు చెప్పిన దాన్ని గౌరవించి మేం చెప్పేదీ పరీక్షించండి. సమస్తాన్నీ పరీక్షించి మేలైనదాన్నే చేసట్టాలన్న వాక్యాన్ని నెరవేర్చండని మరోసారి కోరుతూ.. దేవుని వాక్యం కోసం నిరంతరం పోరాడే

- బ్రదర్ వైకెయార్.




CHRISTAVA NESTAM.COM
Search, associate and strengthen
కేవలం 500 రూ॥ లకే వెబ్‌సైట్
సెల్ : 7075000019






స్త్రీలు గర్భంతో ఉన్నప్పుడు మతిమరుపు ఎక్కువగా ఉంటుంది. అదీ కడుపులో ఉన్నది అమ్మాయి అయితే అబ్బాయి ఉన్నప్పటి కంటే ఇంకాస్త ఎక్కువగా మరిచిపోతుంటారు.





❖ గ్రహణ సమయంలో మాత్రమే కనబడే సూర్యుడి కరోనా తొలిసారి టెలిస్కోప్‌కి చిక్కింది. సూర్యుడి ధ్రువాలు స్పష్టంగా కనబడే ఈ చిత్రాన్ని జపాన్‌కి చెందిన ఎక్స్‌రే టెలిస్కోప్ హినోడే పట్టుకుంది.

❖ ఇదేదో కొత్తగా ఉన్న చింపాంజీ అనుకోకండి. 32 లక్షల ఏళ్ల క్రితం భూమిపై జీవించిన మానవుని పూర్వీకుడు హొమినిడ్ ప్రతిరూపమే ఈ త్రీడి నమూనా. ఆఫ్రికాలో దొరికిన శిలాజ అవశేషాల ఆధారంగా హొమినిడ్ రూపాన్ని శాస్త్రవేత్తలు అవిష్కరించారు. దీన్ని లూసీ అన్న పేరుతో మ్యూజియంలో ప్రదర్శనకు ఉంచారు.



❖వర్జీనియా ఉల్ఫ్ అనే రచయిత్రికి మానసిక అనారోగ్యం ఉండేది. ఆ వ్యాధితో ఆత్మహత్య చేసుకుంది. ఉల్ఫ్‌కు సంబంధించిన ఒక ఆశ్చర్యకరమైన విషయం ఏంటంటే.... ఆమె తన పుస్తకాలన్నీ నిలబడే రాసిందంట.

❖సాధారణ మహిళల చర్మం మూడు కిలోల బరువుంటుంది. పురుషుల చర్మమైతే ఐదుకిలోలు ఉంటుంది.

❖ ఎస్ఎంఎస్ వేగంగా టైప్ చేసే వాళ్లు చాలా చురుకుగా ఉంటారట. టెక్స్ట్ కంపోజింగ్ వేగాన్ని బట్టి మెదడు ఎంత వేగంగా పనిచేస్తుందనే విషయం అంచనా వేయవచ్చు అంటున్నారు పరిశోధకులు.



❖ ఆవుపాలు కంటే జింకపాలలో ఎక్కువ కొవ్వు పదార్థా లుంటాయి.



❖ మనిషి చనిపోయినా తల వెంట్రుకలు, గోళ్లు పెరుగుదల ఆగిపోదు. అది నిరంతర ప్రక్రియ.

# పరిశుద్ధాత్మ అంటే పావురమా?!



పరిశుద్ధాత్మన్ని 'పావురము' గా అనగా ఓ 'పక్షి' గా మార్చిన పూర్వతరం వారికి, దాన్నే 'గుడ్డి' గా అనుసరిస్తూ ఇప్పటికీ చెబుతూ, టివిల్లో చూపుతున్న వారిని ఏమనగలం? బైబిల్లో "నా సేవకుని కంటే 'గుడ్డివాడెవడు' అని దేవుడన్నట్లు" మనం అనగలం! ఇంకా ఏమనగలమోరాబోయే 'క్రైస్తవనాడు' పేపర్లలో వివరిస్తాం. ఆ యా బోధకుల(?) ఫోటోలతో సహా! చదివి వీలున్నంత మందితో ఆ యా విషయాలు పంచుకోవాలని కోరుతున్నాం. ఇది చదివి మార్పు చూపుతున్నవారినిబట్టి దేవునికి స్తోత్రము చెల్లిస్తున్నాం బ్రదర్ వైకెయార్.

# అనేక క్రైస్తవ ఇండ్లు.. వృద్ధాశ్రమాలను తలపిస్తున్నాయ్ - బ్రదర్ వైకెయార్

రాబోవు 'క్రైస్తవనాడు' ల్లో

## గమనిక

'క్రైస్తవనాడు' పేపరు 11వ, సంవత్సరంలో ప్రవేశించిన సందర్భాన తెలుగు రాష్ట్రాల్లో అనేకులు తమ శుభాకాంక్షలు అందించారు. ఆగస్టు 16-31 పేపర్లో అందుకొన్నిచ్చాం. మిగతావి తరుపరి పేపర్లలో ప్రచురించగలమని తెలుపుతున్నాం - ఎడిటర్.

తమదంటూ సొంత సంపాదన లేకుండా కేవలం ఇతరుల సొమ్ముల పైనే ఆధారపడి...

# అనాథలంటూ పిల్లల్ని, వృద్ధుల్ని చూపి అడుక్కొనేవారు 'వీరముష్టోళ్లు'!

■ అనాథలంటూ పిల్లల్ని, వృద్ధుల్ని చూపి విదేశీ, స్వదేశీ దాతల్ని అడుక్కొనేవారు, అలా అడుక్కుని ఆ సొమ్ములతో పబ్బం గడుపుకునేవారు క్రైస్తవులు కారు.. కాలేరు.

సొంతంగా ఆదాయం లేనోళ్లు 'అనాధ ఆశ్రమాలను' నడుపుట ఎందుకు? కేవలం వారు బ్రతికేందుకేనా?!

ఎల్లవేళలా ఇతరుల్ని 'అడుక్కొని' అనాథలంటూ పిల్లల్ని చేరదీసి పెంచమని బైబిల్లో దేవుడు వ్రాయించారా? దేవుడు అలా చెప్పలేదు. అలా చేసేవారు బైబిల్లోగల దేవుని ఉద్దేశం అర్థంగాని వారే. ఆశ్రమాల పేరట మోసాలు చేస్తూ.. వారు, వారి కుటుంబీకులు విలాసంగా బ్రతికేస్తుంటారు.

అనాథలంటూ చూపించే పిల్లల ఫోటోల్లో వారి పిల్లల ఫోటోలు ఉండవేం? వారికెట్టి ఆదాయం లేనప్పుడు.. పిల్లల పేరట దండుకొనే సొమ్ములు తింటున్నప్పుడు వారి ఫోటోలు, వారి పిల్లల ఫోటోలు వేసుకోవాలా వద్దా?! ఆలోచించాలి! అనాథలంటూ చిన్నపిలల్ల ఫోటోలు చూపి దండుకుంటూ తాము బ్రదుకుట ధౌర్భాగ్యంగాదా?! అలా బ్రతుకుటను బైబిలు ఒప్పదు. అటువంటి వారి విషయంలో జరజాగ్రత్త సుమా! అటువంటి వారిని, వారి క్రియల్ని చూచి అసహ్యించుకుంటూ వారిని చట్టానికి పట్టి అప్పగించండంటున్నారు వాక్యంలో పట్టున్నవారు. దీనిపై మరింత వివరణ అవసరమంటే 'క్రైస్తవనాడు'కు వ్రాయండి.

# వాగ్దానాల్లో ముందంజ! నెరవేర్చుటలో వెనుకంజ?

మీరిట్టి కోవలో ఉన్నారేమో? సరిచూచుకోండి... ఉంటే సరిచేసుకోండి!

క్రైస్తవులు ఇలా ఉండరాదంటోంది బైబిలు. జాగ్రత్త! దేవుని వాక్యానికి వ్యతిరేకులుగా ఉండొద్దు. వాగ్దానాలు చేసి నెరవేర్చుటలో వెనుకంజ వేసినవారు లేఖనాలకు వ్యతిరేకులై తమ బ్రతుకుల్లో పొందాల్సిన దేవుని ఆశీర్వాదాలను పోగొట్టుకున్నట్లే! అందువల్ల వాగ్దానాలు చేసే ముందే ఆలోచించుకోండి. - బ్రదర్ వైకెయార్

# పొద్దుపొడిచినప్పట్నుంచి పడుకొనేవరకు ఒకటే ఆరాటం... బతుకు పోరాటం!

పొద్దుపొడిచినప్పట్నుంచి పడుకొనేవరకు లోకమహిమే నడుపుతుందా? దాన్ని గమనించుకోవడమెలా? గమనించుకోనేందుకు ఇదికాస్త ఉపకరిస్తుంది. దీన్ని చదవండి!

లోకమహిమచే నడపబడినవారు దేవునికోసం చేయాలనుకున్నవి చేయకుండా లోకమహిమే తనిష్టప్రకారం తన పనుల వెంట వార్ని పరుగులెత్తిస్తుంది. దాన్ని గుర్తించి జాగ్రత్తపడాలి. లేకుంటే లోకాశల వల్ల వచ్చే అవిశ్రాంత జీవితంతో ఈ లోకాన తలమునకలై'పోతారు'! పరలోకానికి దూరమౌతారు. ప్రతి దినాన్ని దేవుడు నిర్ణయించినట్లు మన జీవితంలో గడపాలి. అప్పుడే యేసు ఇచ్చు సమాధానమంటే ఎలా ఉంటుందో మనకు అనుభవపూర్వకంగా తెలుస్తుంది. ఆ సమాధానంతో కూడిన జీవితమే మరనేకులను యేసునొద్దకు నడిపిస్తుంది. క్రైస్తవజీవితమంటే ఇదే కదా! - బ్రదర్ వైకెయార్.




సెప్టెంబర్ 2

❖ క్రీ.శ.1752లో స్కాట్లాండులో తప్ప బ్రిటీష్ సామ్రాజ్యం అంతటా గ్రెగోరియన్ క్యాలండర్ అమల్లోకి వచ్చింది. పోప్‌గ్రెగోరియన్ 1582లో రూపొందించిన ఈ క్యాలండర్‌ను మిగిలిన యూరప్ దేశాలన్నిటికన్నా దాదాపు చివరగా ఆమోదించింది బ్రిటనే.

క్రీ.శ. 1792లో ఫ్రెంచి విప్లవానంతరం ఒక్క రోజులో 2000 మంది దేశద్రోహుల్ని ఊచకోత కోశారు. 'సెప్టెంబరు హత్యలు'గా అవి ప్రసిద్ధి పొందాయి.

సెప్టెంబర్ 3

క్రీ.శ.1939లో సెప్టెంబరు 1న నాజీలు పోలండు పై దాడిచేయడాన్ని నిరసిస్తూ ఫ్రాన్స్, బ్రిటన్, న్యూజిలాండ్,ఆస్ట్రేలియా దేశాలు జర్మనీ పై యుద్ధం ప్రకటించడంతో రెండో ప్రపంచ యుద్ధం అధికారికంగా మొదలైనట్లయింది.

సెప్టెంబర్ 4

క్రీ.శ 1888లో తాను రూపొందించిన రోల్‌ఫిల్మ్ కెమెరాను 'కొడాక్ పేరుతో రిజిస్టర్ చేయించిన జార్జ్ ఈస్ట్‌మన్ దానికి పేటెంటు హక్కులు పొందాడు.

క్రీ.శ. 1940లో రెండో ప్రపంచ యుద్ధం సమయంలో ఒక జర్మన్ జలాంతర్గామి అమెరికన్ నౌకపై దాడిచేసి ముంచేసింది. దాంతో.... అప్పటి దాకా తటస్థంగా ఉన్న అమెరికా యుద్ధరంగంలోకి అడుగుపెట్టింది.

సెప్టెంబర్ 5

క్రీ.శ. 1988లో పత్రికలపై నియంత్రణ కోసం రాజీవ్‌గాంధి ప్రభుత్వం ప్రవేశపెట్టిన 'డిఫమేషన్ బిల్లు'ను దేశవ్యాప్తంగా పత్రికలన్నీ నిరసించాయి. ఆగష్టు 30న లోక్‌సభ ఆమోదం పొందిన ఈ బిల్లును సెప్టెంబరు 5న రాజ్యసభలో ప్రవేశ పెట్టాలన్నది ప్రభుత్వ ఆలోచన. కానీ వెల్లువెత్తిన నిరసనగళాలకు భయపడి ఆనిర్ణయాన్ని ఉపసంహరించుకుంది.

సెప్టెంబర్ 6

క్రీ.శ 1522లో పోర్చుగల్ నావికుడు ఫెర్డినాండ్ మాగల్లాన్‌కు చెందిన నావ 'విక్టోరియా' ప్రపంచాన్ని చుట్టిన తొలి నౌకగా చరిత్ర సృష్టించింది.

సెప్టెంబర్ 7

క్రీ.శ. 1776లో టర్టిల్ అనే జలాంతర్గామి సాయంతో బ్రిటన్‌కు చెందిన ఈగిల్ అనే నౌకకు టైంబాంబు అమర్చే ప్రయత్నం చేసింది అమెరికా. చరిత్రలోనే ఇది తొలి సబ్‌మెరైన్ దాడి.

క్రీ.శ. 1998లో స్టాన్‌ఫోర్డ్ విశ్వవిద్యాలయ విద్యార్థులు లారీపేజ్, సెర్గీ బ్రిన్ కలిసి గూగుల్ సెర్చ్ ఇంజిన్‌ను రూపొందించారు.

సెప్టెంబర్ 8

క్రీ.శ. 1962లో టిబెట్ సరిహద్దుల్లోని మెక్‌మోహన్ రేఖను దాటి చైనా సైన్యం భారత్‌లోకి చొరబడింది. చౌ-ఎన్‌లై, నెహ్రూల నడుమ కుదిరిన పంచశీల ఒప్పంద స్ఫూర్తిని కాలరాసి ఆ దేశం మనదేశంలోకి చొరబడింది.

# పిరికితనము



- డా.జాయ్ చెరియన్
'యునైటెడ్ పీపుల్స్ ఫెలోషిప్',
రాం నగర్,
(హైద్రాబాద్)

భయము, పిరికితనము ప్రతి మానవునిలో స్వాభావికముగా ఉంటాయి గాని దైవశక్తి ద్వారా వాటిని జయించాలి. పిరికితనము నీలో ఉంటే నిన్ను బలహీనుడిగా, చేతకానివాడిగా, అసమర్థుడిగా చేస్తుంది. అందుకే నీలో నుండి పిరికితనము తొలగించుకోవాలి. కొందరు ప్రతి విషయమునకు భయపడుతుంటారు. పిరికివాడు దినమునకు వెయ్యిసార్లు చస్తాడట. విశ్వాసి పిరికివాడుగా ఉండకూడదు. దేనికీ భపపడకూడదు. దేవుడు మనకు శక్తియు ప్రేమయు ఇంద్రియ నిగ్రహముగల ఆత్మనే యిచ్చాడుగాని పిరికితనముగల ఆత్మనివ్వలేదు.

**'దేవుడు మనకు శక్తియు ప్రేమయు, ఇంద్రియ నిగ్రహమునుగల ఆత్మనే యిచ్చెను గాని పిరికితనముగల ఆత్మ నియ్యలేదు.'** - 2తిమోతి 1:7.

నీ వ్యక్తిగల జీవితములో, కుటుంబ జీవితములో, సేవా జీవితములో సమర్థవంతముగా ఉండాలంటే పిరికితనమును తొలగించుకోవాలి. దేవునిబట్టి ధైర్యము తెచ్చుకోవాలి. దేవుని వాగ్దానములు, మాటలు జ్ఞాపకము చేసుకోవాలి. ఎప్పుడైతే దేవునిబట్టి ధైర్యము తెచ్చుకుంటావో అప్పుడు దేవుని శక్తి నిన్ను ఆవరిస్తుంది. మనము ఓడిపోయిన వారముగా ఉండము గాని అన్నిటిలో అత్యధిక విజయము పొందుతాము. పరిశుద్ధాత్మ దేవుడు నీకు సహాయకుడిగా ఉండి నిన్ను బలపరుస్తాడు.

దావీదు భక్తుడు అతడికి కలిగిన శ్రమలో ఏడ్చుటకు శక్తిలేనంత బిగ్గరగా ఏడ్చాడు కాని తిరిగి దేవుని బట్టి ధైర్యము తెచ్చుకున్నాడు. శక్తి పొందాడు. అందుకే **'నేను యెహోవాయొద్ద విచారణచేయగా ఆయన నాకుత్తరమిచ్చెను. నాకు కలిగిన భయములన్నిటిలోనుండి ఆయన నన్ను తప్పించెను.'** - కీర్తనలు 34:4 అని అంటున్నాడు.

అన్యజనులకు సజీవుడైన జీవముగల నిజదేవుడు లేడు. దేవుని వాక్యము లేనందున సమస్యలతో తడబడతారు. శ్రమలలో దిక్కుతోచక వాటిని ఎదుర్కొనే మనోబలము, ధైర్యము లేక ఆత్మహత్య చేసుకుంటారు. పిరికివారే ఆత్మహత్య చేసుకుంటారు. ఆత్మహత్య పాపము. వారికి జీవితములో ఎదురయ్యే సమస్యలు తట్టుకోవడానికి శక్తి ఉండదు. రక్షింపబడిన దేవుని బిడ్డలకు, విశ్వాసులకు దేవునియందు గొప్ప నిరీక్షణ ఉంది. శ్రమలలో దేవుడు తోడైయుండి ఆ శ్రమలనుండి నిన్ను విడిపిస్తాడు. దేవుని సెలవు లేకుండ మన జీవితములో ఏదీ సంభవించదు. దేవుని ప్రేమించువారికి అనగా ఆయన సంకల్పము చొప్పున పిలువబడినవారికి సమస్తము సమకూడి జరుగుతాయి. గనుక దేనికీ భయపడే అవసరములేదు. దేవుని సెలవు లేకుండా నీ తలవెంట్రుకలలో ఒక్కటైనను నేలరాలదు. కాబట్టి నీ విశ్వాసయాత్రలో ధైర్యముగా ముందుకు సాగాలి.

**'నాయందు మీకు సమాధానము కలుగునట్లు ఈ మాటలు మీతో చెప్పుచున్నాను. లోకములో మీకు శ్రమ కలుగును; అయినను ధైర్యము తెచ్చుకొనుడి, నేను లోకమును జయించి యున్నాననెను.'**

- యోహాను 16:33

ఒకసారి వార్తాపత్రికలో ఒకవార్త చదివాను. తల్లి, ఇద్దరు ఆడపిల్లలతో పెద్ద భవనములో ఉంటున్నారు. వారు ధనవంతులు. వారికి ఏ కొదువలేదు. కొద్ది కాలము క్రితము ఆ యింటి యజమానుడు గుండెపోటుతో మరణించాడు. అప్పటి నుండి వారు భయభ్రాంతులకు లోనై పిరికితనముతో ఇంటినుండి బయటకు రాకుండ ఎవరితో కలువకుండ తలుపులు బిగించుకొని లోపలే ఒంటరిగా ఉండేవారు. ఇంట్లో ఉన్న చెత్త కూడ బయట పడవేసేవారు కాదట. ముగ్గురూ ఆహారం లేకుండ కృంగిపోయి చివరకు చనిపోయారు. పిరికితనమనే దయ్యపు ఆత్మచేత బందీలయిపోయి చనిపోయారు. ఇరుగు పొరుగువారు వారు కనబడటము లేదనుకుంటుండగా ఆ భవనము నుండి కుళ్లిపోయిన మురుగువాసన వస్తుండగా వెళ్లిచూస్తే వారి దేహములు కుళ్లిపోయి వాసన కొడుతున్నాయి. వారు తమ సూసైడ్‌నోట్‌లో మాకు అన్నీ ఉన్నాయి గాని జీవితములో బ్రతికే ధైర్యము లేదని వ్రాసారట. పిరికితనముతో ప్రాణములు తీసుకున్నారు. దేవుని కలిగిన మనమెంత ధన్యులము! ఎంతో మంది రక్షింపబడిన దేవుని బిడ్డలు వారి భర్తలను కోల్పోయినా అధైర్యపడక నిరాశ, నిస్పృహలకు లోనవకుండ; నన్ను సృష్టించినవాడు నాకు భర్తయై యున్నాడని ధైర్యము తెచ్చుకొని జీవిత ప్రయాణములో ముందుకు సాగిపోతున్నారు. తల్లి దండ్రియై పిల్లలను పోషిస్తున్నారు. దైవకార్యములు చేస్తున్నారు. విశ్వాసముతో సాగిపోతున్నారు.

దేవుడు నీకు సేవా దర్శనమిస్తే కావలసిన వనరులనిస్తాడు; కుటుంబమునిస్తే దానిని చక్కగా నడిపించే శక్తి, సామర్థ్యమునిస్తాడు. పిల్లలను ఇస్తే వారిని పోషిస్తాడు. నీ మధ్య నీ పిల్లలను ఆశీర్వదిస్తాడు. నీకు ఏ కీడు తగులదనే విశ్వాసముతో ధైర్యముగా ఉండాలి. యేసుప్రభువు పునరుత్థానుడై ఆరోహణమగునప్పుడు - మీరు పరిశుద్ధాత్మ శక్తిని పొందే వరకు యేరూషలేములో కనిపెట్టి యుండుమని శిష్యులకు చెపుతాడు. ఎందుకంటే పరిశుద్ధాత్మ శక్తి లేకపోతే ఓడిపోతాము. సేవ చేయాలన్నా, సంఘము నడిపించాలన్నా, కుటుంబమును నడిపించాలన్నా నీకు పరిశుద్ధాత్మ శక్తి ఎంతో అవసరం. నీ జీవితములో ఎదురయ్యే నిందలు సహిస్తూ, అవమానములు భరిస్తూ, ఆటంకములు పడద్రోస్తూ ధైర్యముగా దేవుని చిత్తము నెరవేర్చాలంటే పరిశుద్ధాత్మతో నింపబడాలి. మనుష్యులు పెట్టే నిందలకు భయపడితే ముందుకు సాగలేవు. పిరికితనము నీలో ఉంటే ఏ పని చేయలేవు. ఉపద్రవములు, నిందలు, హింసలు, కరవు, రోగము ఏదైనా ధైర్యముగా ఎదుర్కోవాలి. కొందరికి అనారోగ్యత సంభవిస్తే ఈ రోగము చంపివేస్తుందని భయపడతారు. భయపడకుండ ప్రార్థన చేయాలి. స్వస్థత దేవునియొద్ద నుండే వస్తుంది. సర్వశక్తిగల దేవుడు, స్వస్థపరచే దేవుడు చిన్న రోగమైన, పెద్ద రోగమైన నిన్ను స్వస్థపరుస్తాడు. ఆయనకు అసాధ్యమైనది, ఆయన శక్తికి మించిన కార్యమేదీ లేదని గ్రహించాలి. ధైర్యముగా ఉండాలి. సమస్యల నుండి తప్పించుకొని పారిపోవడము కాదు. కాని సమస్యలలో ధైర్యముగా నిలబడి వాటిని పరిష్కరించుకొనే శక్తిని పొందాలి. ఈ లోకములో మీకు శ్రమ కలుగుతుంది. అయినను ధైర్యము తెచ్చుకొనుడి; లోకమును జయించిన జయశాలియైన ప్రభువు మనతో ఉండగా భయమెందుకు? పిరికివాడు దేవుని కయిష్టులు. పిరికివాడు దేవుని రాజ్యములో ప్రవేశించరు. కాబట్టి క్రీస్తు యొక్క మంచి సైనికునివలె ధైర్యముతో ముందుకు సాగాలి.

**'క్రీస్తుయేసు యొక్క మంచి సైనికునివలె నాతోకూడ శ్రమను అనుభవించుము.'** - 2తిమోతి 2:3. అని అపొ.పౌలు తన ఆత్మీయ కుమారుడైన తిమోతిని ఆదేశిస్తున్నాడు. సైనికులు ఏ విధముగా దేశరక్షణ కొరకు పోరాడటానికి సిద్ధముగా ఉంటారో అలాగే విశ్వాసలు ప్రభువు యొక్క మహాశక్తిని బట్టి అపవాదిని ఎదురించుటకు క్రీస్తు యొక్క మంచి సైనికుని వలె పోరాడుతూ ధైర్యముగా సాగిపోవాలి.

**'పిరికివారును, అవిశ్వాసులును, అసహ్యులును, నరహంతకులును, వ్యభిచారులును, మాంత్రికులును, విగ్రహారాధకులును, అబద్ధికులందరును అగ్నిగంధక ములతో మండుగుండములో పాలుపొందుదురు; ఇది రెండవ మరణము.'** - ప్రకటన 21:8.

నరకమునకు వెళ్లేదారి జాబితాలో మొదట పిరికివారే ఉన్నారు. పిరికివారు అగ్నిగంధకములతో మండు గుండములో పడతారు. దేవుని దృష్టిలో పిరికితనము మహాపాపము. గొప్పదేవుడిని కలిగియుండి, పిరికివారుగా ప్రతి విషయమును అనుమానిస్తే దేవునికి వ్యతిరేకముగా పాపము చేసినట్లే అవుతుంది. దేవునిపై అచంచలమైన విశ్వాసముంటే నీలో పిరికితనముండదు. అసాధ్యమైన కార్యములను కూడ దేవుడు సాధ్యపరుస్తాడు అని నమ్మాలి. దేవుడి చిత్తానుసారమైన ప్రతి ప్రార్థనకు ఆయన జవాబిస్తాడని విశ్వసించి, ప్రార్థించాలి.

**'ప్రియులారా, మిమ్మును శోధించుటకు మీకు కలుగుచున్న అగ్నివంటి మహాశ్రమనుగూర్చి మీకేదో యొక్క వింత సంభవించునట్లు ఆశ్చర్యపడకుడి. క్రీస్తు మహిమ బయలుపరచబడినప్పుడు మీరు మహానందముతో సంతోషించు నిమిత్తము, క్రీస్తు శ్రమలలో మీఉ పాలివారై యున్నంతగా సంతోషించుడి. క్రీస్తు నామము నిమిత్తము మీరు నిందపాలైనయెడల మహిమస్వరూపియైన ఆత్మ, అనగా దేవుని ఆత్మ, మీమీద నిలుచుచున్నాడు గనుక మీరు ధన్యులు.'** - 1పేతురు 4:12-14

ఈ లోకములో శ్రమలు తప్పక కలుగుతాయి. శ్రమలలో పిరికితనముతో భయపడక ధైర్యముగా ఉండాలి. దేవుడు శ్రమలలో మనలను ఒంటరిగా వదిలిపెట్టడు. షద్రకు, మేషాకు, అబేద్నెగోలను అగ్ని గుండములో పడవేసినప్పుడు నాలుగవ వ్యక్తిగా దేవుడు వారి మధ్య ఉండి అగ్నివాసన అంటకుండ వారిని కాపాడాడు. దేవుని బట్టి విశ్వాసులు ధైర్యము తెచ్చుకోవాలి. ప్రతి దానికి భయపడవద్దు. భయపడుట వలన మనుష్యులకు ఉరి వస్తుంది. యెహోవాయందు నమ్మకముంచువారు సురక్షితముగా ఉంటారు. ఏది జరుగుతుందని నీవు భయపడతావో అదే నీకు జరుగుతుంది. జాగ్రత్త!

**'ఏది వచ్చునని నేను బహుగా భయపడితినో అదియే నాకు సంభవించుచున్నది. నాకు భీతి పుట్టించినదే నామీదికి వచ్చుచున్నది.'** - యోబు 3:25.

మనము దేవునికే భయపడాలి. మరి దేనికీ భయపడకూడదు. పిరికివాడు రోజుకు వెయ్యిసార్లు చనిపోతాడు గాని నీతిమంతుడు, ధైర్యవంతుడు ఒక్కసారే చనిపోతాడు. విశ్వాసులకు మరణము కూడ పరలోకమునకు వెళ్లడానికి మార్గమైపోతుంది. శరీరము మట్టిలో కలిసిపోతుంది గాని ఆత్మ దేవుని యొద్దకు వెళుతుంది. విశ్వాసి మరణమునకు భయపడకూడదు.

ఒకరోజు ఒక తల్లి నాకు ఫోన్ చేసి - అమ్మా, మీరు నా కొరకు ప్రార్థించాలి, నేను చనిపోతానేమోనన్న భయం నన్ను కృంగదీస్తుంది అని భయపడుతూ చెప్పింది. నేను గృహమునకు వెళ్లి తలుపు తట్టినప్పుడు పనిమనిషి తలుపు తీసింది. ఆ తల్లి బెడ్‌రూమ్‌లో ఒక మూలకు భయముతో వణికిపోతు కూర్చొని యున్నది. ఆమెకు భర్త లేడు. పిల్లలు ఉద్యోగరీత్యా దూరముగా ఉంటున్నారు. ఈ తల్లి ఎందుకు భయపడుతుందంటే - నేను చనిపోతే నా ఆస్థి అంతా ఎవరి వశమవుతంది? నాకెవరూ లేరు నేను ఒంటరిగా ఉన్నానని దిగులుపడుతుంది. నేను నూనెరాసి ప్రార్థించి ఆమెను కౌన్సలింగ్ చేశాను. దేవుడు ఆమెకు విడుదల ఇచ్చాడు. దేవునికి స్తోత్రం! దేవుడు ఈ లోకమునకు వెలుగుగా ఉండాలని విశ్వాసులను నియమించాడు. ప్రార్థనతో దేవుని వాక్యముతో ఇతరులలో ఉన్న భయమును పారద్రోలాలి గాని మనమే భయపడితే ఎలా? పిరికివారు దేవుని శక్తిని ఆశ్రయించరు గాని కలవరముతో మంత్ర శక్తుల తట్టు, శకునగాండ్ర తట్టు తిరుగుతుంటారు. అయ్యో, అట్టివారికి శ్రమ అని దేవుని వాక్యములో ఉంది. యెహోవాను విడిచి వేరొకని అనుసరిచువారికి శ్రమలు విస్తరిస్తాయి. కాబట్టి పిరికితనము నీలో ఉంటే తొలగించుకోవాలి. దేవుడు మనకు శక్తియు ప్రేమయు ఇంద్రియ నిగ్రహముగల ఆత్మ నిచ్చాడు.

పిరికివారు పరిశుద్ధాత్మతో నింపబడితే దేవుని కొరకు గొప్ప కార్యములు చేస్తారు. పేతురు యేసుప్రభువుతో $3^{1/2}$ సంవత్సరాలు నడిచాడు గని ప్రభువు సిలువ దగ్గర నిలువలేక యూదులకు భయపడి పారిపోయాడు. ప్రభువు ఎవరో నాకు తెలియదు, నేను అతనిని ఎరుగనే ఎరుగనని ముమ్మారు బొంకాడు. ప్రభువు పునరుత్థానుడయ్యాడని మరియ చెప్పినప్పుడు సమాధి దగ్గరకు వచ్చి చూసి వెళ్లిపోతాడు. ప్రాణభయముతో దాగియుంటాడు. అలాంటి పిరికి పేతురు పరిశుద్ధాత్మ చేత నింపబడినప్పుడు అనేకమైన గొప్ప కార్యములు చేశాడు. ఏ యూదులకు భయపడి పారిపోయాడో ఆ యూదులకు ధైర్యముగా సువార్త ప్రకటించాడు. పేతురు ప్రసంగమునకు ఐదువేల మంది రక్షింపబడ్డారు. యేసుక్రీస్తు నామములో తప్ప మరి ఏ నామములో రక్షణ లేదని నిర్భయముగా ప్రకటిస్తున్నాడు. ప్రభువు కొరకు హతసాక్షిగా మారిపోయాడు. సిలువ దగ్గర నిలబడటానికి భయపడినవాడు ప్రభువు కొరకు తలక్రిందులుగా సిలువ వేయబడ్డాడు. పరిశుద్ధాత్మతో నింపబడితే దేవుకీ భయపడవు. పరిశుద్ధాత్మ సహాయం ద్వారా గొప్ప కార్యములు చేస్తావు.

**'యెహోవా దూత వచ్చి అబీయెజ్రీయుడైన యోవాషునకు కలిగిన ఒఫ్రాలోని మస్తకి వృక్షము క్రింద కూర్చుండెను. యోవాషు కుమారుడైన గిద్యోను మిద్యానీయులకు మరుగైయుండునట్లు గానుచాటున గోధుమలను దుళ్లగొట్టుచుండగా, యెహోవా దూత అతనికి కనబడి - పరాక్రమముగల బలాఢ్యుడా, యెహోవా నీకు తోడైయున్నాడని అతనితో అనగా.'**

- న్యాయాధి. 6:11,12

దేవుని చేత ఏర్పాటైన గిద్యోను శత్రువులకు భయపడి గానుగ చాటున గోధుమలను దుళ్లగొడుతున్నాడు. శత్రువులను ఎదుర్కొనే ధైర్యము లేక పిరికివాడుగా ఉన్న గిద్యోనుకు యెహోవా దూత కనబడి పరాక్రమము గల బలాఢ్యుడా అంటూ పిలుస్తున్నాడు. యెహోవా అతనికి తోడైయున్నాడు. గనుక అతడు బలాఢ్యుడే. ఆయన బలహీనులకు బలమిచ్చే దేవుడు, శక్తిహీనులకు బలాభివృద్ధి కలుగజేసేవాడు. అందుకే నీ బలహీనతల తట్టుకాక దేవుని బలము తట్టుచూడాలి. అందుకే అపొ.పౌలు - నన్ను బలపరచువానిని బట్టి నేను సమస్తము చేయగలను అంటున్నాడు. కావున దేనికీ భయపడక ధైర్యముగా ఉండాలి.

ఏలియా ప్రవక్త యెజెబెలు రాణికి భయపడుతున్నాడు. ఆమె అతని ప్రాణము తీస్తానని బెదిరిస్తుంది. ఏలియా ప్రార్థన చేస్తే ఆకాశము నుండి అగ్ని దిగివచ్చింది. 3 1/2 సంవత్సరాలు వర్షము కురవకుండ ఆగిపోయింది. తిరిగి ప్రార్థించినప్పుడు వర్షము కురిసింది. ప్రకృతి మీద అధికారముగల గొప్ప ప్రవక్త ఒక స్త్రీకి భయపడి పారిపోతున్నాడు.

**'తాను ఒక దినప్రయాణము అరణ్యములోనికి పోయి యొక బదరీవృక్షముక్రింద కూర్చుండి, మరణాపేక్షగలవాడై - యెహోవా, నా పితరులకంటె నేను ఎక్కువవాడను కాను; ఇంతమట్టుకు చాలును, నా ప్రాణము తీసికొనుము అని ప్రార్థనచేసెను.'**

- 1రాజులు 19:4

అంత గొప్ప ప్రవక్త ఇక చాలు నా ప్రాణము తీసుకోమని ప్రార్థన చేస్తున్నాడు. కాని దేవుని దూత అతని యొద్దకు వచ్చి ఆహారము ఇచ్చి అతనిని బలపరచి నీ శక్తికి మించిన ప్రయాణము నీకు సిద్ధముగా ఉంది. భయపడకుమని అభయమిచ్చి, ధైర్యపరుస్తాడు. ఒక్క పూట ఆహారము వలన 40 దినములు ప్రయాణము చేయడానికి దేవుడు శక్తి నిచ్చాడు. నిన్ను బట్టి కాదు నీలోనున్న దేవుని బట్టి ధైర్యము తెచ్చుకొని ముందుకు సాగాలి. నా ప్రాణము తీసుకో, చస్తే బాగుండు అని పిరికివారే అంటారు. అలాంటి పిరికి మాటలు పలుకకుండ నీ దేవుడెంత గొప్పవాడు, ఆయన శక్తి ఎంత గొప్పదో తలచుకొని అట్టి దేవుని కలిగిన నీవు ధైర్యముగా ఉండాలి. పిరికితనమును తొలగించుకోవాలి.

CHRISTAVANAADU
WhatsApp :
8333012184
www.christavanaadu.com
www.christavanaadu.
weebly.com
www.facebook.com /
christavanaadu

A Hope to Become Medical Doctor

Good News

Admissions Open

Join MBBS (MD) in Philippines



- Medical Council of India, WHO Recognized Universities
- No Donation. Affordable Tuition Fee (Can be Paid Semester Vise Directly to University Account)
- Very Low Processing Fee
- English Medium & Multispeciality Hospital Attached
- Indian Food & Indian Climate
- Hostel Facility Available
- More Than 20,000 Indian Students Studying in Philippines

Contact for More Details & Spot Admission

NEW HOPE EDUCATIONAL CONSULTANCY

5-312, Deepthi Sri Nagar, Madinaguda, Hyderabad - 500 049

Mobile : +91-9866060731, 9963700488, 7680866877

Email : medicaleducation.abroad@gmail.com Web : www.nhec.in

# సత్యమేంటో తెలిపేందుకు...!

❑ 'క్రైస్తవనాడు' వెరువదు ❑ అనవసరంగా ఎవరిపై నింద వేయదు.. నేరం మోపదు.

దేవుని వాక్యమే సత్యము అన్న బైబిలే నీ (దేవుని) వాక్య సారాంశమే సత్యము అన్నది. వాక్యపు విశ్లేషణ చేసేందుకు లోకజ్ఞానమే చాలదు. దైవాత్మ తోడుండాలి. అనుభవజ్ఞానము కలిగుండాలి. అందుకు తగ్గ జీవితమూ ఉండాలి. లేకుంటే ఆ వాక్యము విన్న వారిలో ఫలించదు. చెట్టు తానో పేరున మనచే పిలవబడుచూ అందుకు తగ్గ ఫలాలనిస్తుంది. అందు విత్తనాలెన్నో ఉండి అవీ అందుకు సంబంధించిన చెట్లుగా పెరిగి పెద్దవై అదేరీతిన ఫలిస్తాయి. లోకంలో ఓ చెట్టే అలా ఉంటే పరలోకవారసులమని చెప్పుకొనే మనమెలా ఉండాలి?

ఆలోచించాలి! అందువల్ల మనం వాక్యసారాంశాన్ని బ్రతుకున చూపగలిగితే మనచే చెప్పబడిన ప్రతి దైవవాక్య వివరణా ఫలిస్తుంది. అనేకులను మారుస్తుంది. మరనేకులను ఆలోచింపజేస్తుంది. దేవుడు మన నుంచి కోరేదదే సుమా!

'క్రైస్తవనాడు' సత్యమేంటో తెలిపేందుకు వెరవదు. అంతకుముందే పెద్ద పెద్ద బోధకులని పిలవబడేవారు చెప్పింది అసత్యమని ఎరిగితే ఖండించుటకు వెనుదీయదు. సత్యమేంటో పాఠకులకు నిర్ద్వంద్వంగా తెలుపుతుంది. అందు తన మన తేడాలుండవు. అసత్యముతో పబ్బంగడుపుతు 'లోకాన్ని' దాని ఆశలతో సంపాదించుకొంటున్న వారిని తన రచనలతో నిలబెట్టి ప్రశ్నిస్తుంది. సరిచేసుకోమని చెబుతుంది. అందుక్కారణం.... దేవుని వాక్యము అసత్యముగా ప్రజలకు చేరితే, అది నమ్మిన అనేకులు నరకానికి చేరుతారన్న బైబిలు సారాంశమే మాచే అలా చేయిస్తుంది. సరిచేసుకొనుటే క్రైస్తవలక్షణం. అలా సరిచేసుకున్న వారెందరోగలరు. వారిని బట్టి దేవునికి స్తోత్రములు చెబుతున్నాం. వారికీ అభినందనలు తెలుపుతున్నాం. అంతేగాని వారి పంచనజేరి నరలోకంలో అదీ ఇదీ సంపాదించేద్దామన్న లోకాశలు మాకులేవు. తద్వారా మా పబ్బం గడుపుకోవాలన్న 'దురాశ' అంతకంటే లేదు. మాకున్నదల్లా దేవుని సత్యమును ఉన్నదున్నట్లు వివరించుట. అంతకుముందే అందుకనుగుణంగా మా బ్రతుకులను ఆ వాక్య ప్రకారం మలచుకొనుటకు ప్రయత్నించుట. అందుకు నిరంతర సహాయకులైన మన తండ్రియైన దేవుడు, ఆయన ప్రియకుమారుడు మన రక్షకుడైన యేసుక్రీస్తుకు స్తోత్రము చెల్లిస్తున్నాం. మీ ప్రార్థనా సహకారాలూ దానికి తోడై మమ్మల్ని బలపరుస్తున్నాయి. 'క్రైస్తవనాడు'కు తద్వారా మాకు, పాఠకులైన మీకు అట్టి ఆశీర్వాదాలు పొందుటకు కారణభూతుడు మన ప్రభువైన యేసుక్రీస్తు వారే. అందుకు 'దేవునికి స్తోత్రము'.

-ప్రేమతో బ్రదర్ వై.కనకరాజు

# మీటింగుల్లో సినిమా కల్చర్!

ఈ మధ్య కొందరు బోధకులు ఫక్తు సినిమా ఫార్ములాను అనుసరిస్తున్నారు. మీరూ చూసుండొచ్చు. మీటింగు అయిన వెంటనే ఒకడు మైకు పట్టుకొని కొందర్ని అడుగుతుంటాడు. వారేమో అబ్బో.. ఆహా... ఓహో.. అంటూ తెగ చెబుతుంటారు. ఇదంతా కొత్త సినిమాలు రిలీజైన సినిమా థియేటర్ల దగ్గర జరిగేతంతు. ఆ విధంగా సినిమాపై ప్రేక్షకుల అభిప్రాయాన్ని అడుగుతుంటారు. ఆ టెక్నిక్ సినిమా ఎక్కువ రోజులు ఆడేందుకు ఉపకరిస్తుందన్నది ఆయా నిర్మాతల నమ్మకం. అలాంటి పబ్లిసిటీ పిచ్చి టివి బోధకుల మీటింగుల తర్వాత కనబడుట కడుశోచనీయం. ఈ జాడ్యం అందరికీ అంటకుండా ఉండాలని విశ్వాసుల్లో అనేకులు ఎంతో బాధగా చెబుతున్నారు. బోధకులూ! ఈ విషయం కాస్త చెవినబెట్టి ఆచరణలో పెట్టండి. క్రైస్తవులు లోకాన్ని అనుసరించరాదు. క్రైస్తవులనే లోకం అనుసరించేట్లు ఉంటేనే దేవునికి మహిమ. అవునా? కాదా?

## తెలుసుకుందాం... ...దేవుని స్తుతిద్దాం!

భూమికి 365రోజులు 1సంవత్సరం.
మరి బుధగ్రహానికో?
భూమికి 88 రోజులు దానికి 1సం॥

ప్లూటో గ్రహానికైతే?
భూమికి 248 సం॥లు దానికో సంవత్సరం.

సంవత్సరాల్లో గ్రహానికి గ్రహానికి మధ్య ఉన్న కాలవ్యత్యాసాన్ని వివేచిస్తుంటే.. దైవ నియమాలెన్నో ఎరుగగలం.. తద్వారా మనమేపాటి వారము అని బైబిలునందు కీర్తనలోగల వచనం గుర్తురాకా మానదు, దేవున్ని స్తుతింపకా ఉండలేము.

Iris International DENTAL CARE
ISO Certified 9001 : 2008

1st ANNIVERSARY & SUMMER PROMOTIONS

PREMIUM-PROFESSIONAL-PASSIONATE DENTISTRY



SPECIAL SUMMER PACKAGE FOR SENIOR CITIZEN'S
- Exclusive Patient to Dentist Opinion.
- Annual Free Dental Checkups
- Flexible Dentures
- At Home Service (First of it's type at vizag) NEW!



SPECIAL SUMMER PACKAGE FOR ADULT'S
- Know Your Oral Health Status!!!
- Premium Robotic Root Canal Treatments
- Expert Opinion Regarding Braces Treatment
- Invisible Braces For Creation Of Beautiful Smiles
- Internationally Acclaimed Smile Make Over (Prosthetic)



SPECIAL SUMMER PACKAGE FOR CHILDREN
- Special Dental Check-up and yearly preventive guidance plans for your child.
- Protect Your Teeth with Flouride (Topical Flouride Application)
- Seal the Cavities with Protective Sealents.
- Special Surgical Procedures under General Anaesthesia for differently abled and Special Children.
- Special Counceling and Treatment for Tongue Thrusting, Mouth Breathing, Thumb Sucking, Lip Biting.
- Carve A Beautiful Smile For Your Child at Home With (Pre-OrthodonticTreatments)




24/7 HELP LINE Call 8121755558

BAJAJ FINSERV EMI FINANCE FACILITY AVAILABLE With 0% Interest

visit @ practo g+ f

Beside State Bank Of India, Visakha Eye Hospital Road, Pedawaltair, Visakhapatnam

Call us at : 0891- 6055777/ 8121755558



Printed ,Published , Edited and Owned by Y.Kanaka Raju, 13 - 237, Ambedkar Nagar, Old Police Station Center, Nr.TIC Point, Arilova, Visakhapatnam - 530 040, Andhra Pradesh State, INDIA. Ph : 9346960601,9490266640. E-mail: y_kanakaraju1@yahoo.co.in., Printed at JC Printers, Ambedkar Nagar, Arilova, Visakhapatnam - 40.